Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

బుధవారం, అక్టోబరు 22, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## జస్టిస్ యశ్వంత్ వర్మ కేసు..కన్సల్టెంట్‌గా అడ్వొకేట్ ఉమేష్ సాల్వి



న్యూఢిల్లీ: జస్టిస్ యశ్వంత్ వర్మ నోట్ల కట్టల వివాదంలో భాగంగా ఆ కేసును విచారించే జడ్జిల కమిటీకి సహాయం చేయడానికి న్యాయవాది కరణ్ ఉమేష్ సాల్వి కన్సల్టెంట్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా.. ఉమేష్ సాల్విని కన్సల్టెంట్‌గా నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. జస్టిస్ వర్మపై అభిశంసన ప్రక్రియలను ప్రారంభించడానికి లోక్‌సభలో మద్దతు ఇచ్చిన తీర్మానం తర్వాత ఈ కమిటీ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా తాజాగా సదర కమిటీకి న్యాయ సహాయం అందించడానికి కరణ్ ఉమేష్ సాల్విని కన్సల్టెంట్‌గా నియమించారు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా.



## యూసుఫ్ గూడ బస్తీ దవాఖానను సందర్శించిన బీఆర్ఎస్ నేతలు

హైదరాబాద్ : ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి , బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి మాగంటి సునీతలు సోమవారం యూసఫ్ గూడ బస్తీ దవాఖానను సందర్శించారు. వద్దిరాజు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో అవసరమైన వారందరికి మెరుగైన వైద్య సేవలు అందాయని,అందుకు పూర్తి భిన్నంగా పరిస్థితులు నెలకొన్నాయని వ్యాఖ్యానించారు.అన్ని రంగాలలో మాదిరిగానే ప్రజలకు వైద్య సేవలందించే విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని ఆయన మండిపడ్డారు. అందుతున్న వైద్య సేవల గురించి స్థానికులతో పాటు డాక్టర్ చిన్మయితో మాట్లాడారు.ఆ తర్వాత ఎంపీ రవిచంద్ర విలేకరులతో మాట్లాడుతూ, కేసీఆర్ పాలనలో పేద వర్గాల వారికి మెరుగైన వైద్య సేవలను మరింత చేరువలోకి తీసుకుపోయి ఉచితంగా అందించడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా రాష్ట్రంలో మొత్తం 450 బస్తీ దవాఖానలను ప్రారంభించగా, జీహెచ్ఎంసీ పరిధిలో 350 ఉన్నాయని తెలిపారు.అయితే, కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం కారణంగా ఈ దవాఖానలకు సుస్తీ చేసిందని, సరైన సిబ్బంది లేరని,కనీస వసతులు లేవని ఎంపీ రవిచంద్ర

(మిగతా 2వ పేజీలో)

# రేవంత్, కొండా మధ్య కాంప్రమైజ్



హైదరాబాద్, అక్టోబరు 21, (వాయిస్ టుడే)

ఇటీవల దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మధ్య వివాదం నెలకొంది. ఇది చినికి చినికి గాలి వాన లాగా మారింది. ఆ తర్వాత కొండ సురేఖ ప్రైవేట్ ఓఎస్డీ సుమంత్ పై ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అతడిని తొలగించింది. అంతేకాదు ఓ సిమెంట్ ఫ్యాక్టరీ ఫిర్యాదు మేరకు కేసు కూడా నమోదయింది.సిమెంట్ కంపెనీ యాజమాన్యం ఫిర్యాదు మేరకు అతడిని అదుపులో తీసుకోవడానికి వెళ్లిన పోలీసులను సురేఖ కుమార్తె సుస్మిత ప్రతిఘటించింది. దీంతో పోలీసులు వెనక్కి వెళ్ళక తప్పలేదు. ఇదంతా కూడా మీడియాలో ప్రముఖంగా రావడంతో అధికార పార్టీపై విమర్శలు వ్యక్తం అయ్యాయి. దీనికి తోడు ఓ సిమెంట్ ఫ్యాక్టరీ విషయంలో ఓ వ్యక్తి తుపాకీ పట్టి బెదిరించాడని.. డబ్బుల వ్యవహారంలో పంచాయతీ వచ్చిందని సాక్షాత్తు మంత్రి కుమార్తె ఆరోపించడంతో ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితికి ఇది ఒక ఆయుధం లాగా మారింది.మేడారం అభివృద్ధి పనుల విషయంలో ఓ మంత్రి అందులో వేలు పెట్టారని.. దేవదాయ శాఖ మంత్రి కి కనీసం సమాచారం కూడా ఇవ్వడం లేదని ఆరోపణలు వినిపించాయి. దీంతో అభివృద్ధి పనులపై జరుగుతున్న సమీక్షకు సురేఖ హాజరు కాలేదు. మంత్రివర్గ సమావేశానికి కూడా ఆమె దూరంగా ఉన్నారు. దీంతో ఆమెను మంత్రి పదవి నుంచి తొలగిస్తారని ప్రచారం జరిగింది. దీనికి తోడు సురేఖ ఇంటి వద్ద పోలీసు భద్రతను తగ్గించడంతో పై ఆరోపణలకు మరిత బలం

(మిగతా 2వ పేజీలో)



## మీ త్యాగాలు మరువలేను

న్యూఢిల్లీ : పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పోలీస్ మీ త్యాగాలు మరువలేను అన్నారు పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ న్యూఢిల్లీలోని చాణిక్యపురి జాతీయ పోలీస్ స్మారక స్థూపం వద్ద అసువులు బాసిన పోలీసుల అమర వీరుల సేవలను స్మరిస్తూ కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కలిసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యాంశాలు:

పోలీస్ అమరవీరులను స్మరిస్తూ ప్రకటనను విడుదల చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కమార్. పోలీసు వీరులారా.. మీ త్యాగాలను ఈ దేశం ఎన్నటికీ మరవదు. మీ ధైర్య, సాహసాలు, త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు నడుస్తాం. ప్రజాస్వామ్యంలో తుపాకీ ఉండాల్సింది పోలీసుల, సైనికుల చేతుల్లోనే. బుల్లెట్ ను నమ్ముకున్న వాళ్లు కాలగర్భంలో కలిసిపోతారన్నది చరిత్ర చాటిన సత్యం. బ్యాలెట్ ను నమ్ముకున్న వాళ్లను ప్రజాస్వామ్య వాదులంతా స్వాగతించి అక్కున చేర్చుకుంటారన్నది అక్షర సత్యం. బుల్లెట్ ద్వారా సాధించిది ఏమీ లేదు. ప్రపంచవ్యాప్తంగా బ్యాలెట్ కు, బుల్లెట్ కు మధ్య ప్రతి ఘటనలో చివరకు గెలిచింది బ్యాలెట్ మాత్రమే. భారతీయ జనతా పార్టీ మొదటి నుండి బుల్లెట్ ను వ్యతిరేకిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో, హెూంమంత్రి అమిత్ షా మార్గదర్శకంలో కొనసాగుతున్న మావోయిస్టు నిర్మూలన తుది అంకానికి చేరుకుంది. బుల్లెట్ ను నమ్ముకున్న వాళ్లు పశ్చాత్తాపంతో ఆయుధాలను వదిలి జన జీవన స్రవంతిలోకి రావడాన్ని స్వాగతిస్తున్నాం. రాబోయే మార్చినాటికి మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించడం తథ్యం.

# కవిత గేమ్ ప్లాన్



హైదరాబాద్, అక్టోబరు 21, (వాయిస్ టుడే)

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్ని పార్టీలు రోడ్ల మీదికి వచ్చాయి. తెలంగాణ మొత్తాన్ని శనివారం బందుపెట్టాయి. పెట్రోల్ బంకులు ఓపెన్ చేసిన సరే రాజకీయ పార్టీలు ఊరుకోలేదు. రాళ్లతో, కర్రలతో దాడులు చేశాయి. కాంగ్రెస్ నుంచి మొదలు పెడితే కమ్యూనిస్టుల వరకు అందరు నాయకులు రోడ్లమీదకి వచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. గులాబీ పార్టీ, కాంగ్రెస్, కమలం పార్టీ నాయకులు కొన్ని ప్రాంతాలలో పోటాపోటీగా నినాదాలు చేసుకున్నారు. పరస్పరం కొట్టుకున్నారు. బీసీ బంద్ కార్యక్రమాన్ని తమ రాజకీయ ఉనికి కోసం ఉపయోగించుకున్నారు.ఊరందరిది ఒక దారి అయితే.. తనది మరొక దారి అన్నట్టుగా.. బీసీ బంద్ కార్యక్రమంలో జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవిత సరి కొత్త స్కెచ్ అమలు చేశారు. బీసీ బందులో జాగృతి కార్యకర్తలు విస్తృతంగా పాల్గొన్నారు. కేంద్రానికి, రాష్ట్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. కొన్ని ప్రాంతాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మలను దహనం కూడా చేశారు.జాగృతి ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమంలో కవిత వేసిన మాస్టర్ ప్లాన్

(మిగతా 2వ పేజీలో)



## మరో ఉప ఎన్నికల వేడి

హైదరాబాద్, అక్టోబరు 21, (వాయిస్ టుడే)

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వేడి రాజుకుంది. కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో దానం నాగేందర్ పేరు చేరడం రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన దానం నాగేందర్ అనర్హత వేటుపై విచారణ జరుగుతుండగా,, ఈ నిర్ణయం కొత్త వివాదాలకు తెరలేపింది. ఇది ఖైరతాబాద్‌లో మరో ఉప ఎన్నికకు సంకేతమా? అనే చర్చ మ్నెదలైంది.హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి నవంబర్ 11న ఉప ఎన్నిక జరగనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే అన్ని పార్టీలు అభ్యర్థులను ప్రకటించగా.. నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నారు. అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలు గడగడపకు వెళుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తమ స్టార్ క్యాంపెయినర్ల జాబితాను విడుదల చేసింది. పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ 40 మంది అగ్ర నాయకులతో కూడిన ఈ జాబితాను విడుదల చేశారు.ఈ జాబితాలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా మంత్రులు ఉన్నారు. సీనియర్ నేతలైన జానారెడ్డి, రేణుకా చౌదరి, సంపత్ కుమార్, రాములు నాయక్,

(మిగతా 2వ పేజీలో)

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక.. నామినేషన్ దాఖలు చేసిన బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి




హైదరాబాద్ : జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో భాగంగా.. బీజేపీ తరపున లంకల దీపక్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ల దాఖలుకు చివరి రోజు కావడంతో.. దీపక్ రెడ్డి తన నామినేషన్ పత్రాలను షేక్పేట్ తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించారు. అంతకుముందు, వెంకటగిరిలోని విజయదుర్గ పోచమ్మ ఆలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారావుతో కలిసి దీపక్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి భారీ ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు.

# బీసీ ఉద్యమానికి అండగా..

## వ్యూహం రచిస్తున్న బీఆర్ఎస్


హైదరాబాద్, అక్టోబరు 21, (వాయిస్ టుడే)

తెలంగాణ రాజకీయాల్లో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కు ప్రత్యేక స్థానం ఉంది. ఎందుకంటే.. ఆ పార్టీ ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఆవిర్భవించిన పార్టీ. అయితే.. అప్పటి పేరు తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్). ఇప్పుడది బీఆర్ఎస్. స్వరాష్ట్ర సాధన కోసం పార్టీ ప్రజలను ముందుండి నడిపించింది. చివరకు ప్రజల కలలు నెరవేరి స్వరాష్ట్ర కల సాకారమైంది. ఆ పార్టీ అధికార పగ్గాలు చేపట్టి అప్రతిహతంగా పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించింది.అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయి.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కొన్నా ళ్లు ఆటుపోట్లు ఎదుర్కొన్న గులాబీ శ్రేణు లు తాజాగా బీసీ కోటా ఉద్యమం తెరమీదకు వచ్చిన తర్వాత మళ్లీ పుంజుకునే ప్రయత్నాలు చేస్తున్నది. బీసీలు 42 శాతం రిజర్వేషన్ కోసం చేస్తున్న ఉద్యమంలో ముఖ్యభూమిక పోషించి వచ్చే ఎన్నికల్లో విజ యానికి బాటలు వేసుకునేందుకు ప్రణాళికలు రచిస్తున్నది.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రైతులు, విద్యార్థుల సమస్యలు, కోల్పోతున్న నదీ జలాల హక్కుల వైఫల్యాలను తిరిగి ప్రజలకు వివరించాలని, తద్వారా మళ్లీ ప్రజల మద్దతు కూడగట్టే దిశగా అడుగులు వేస్తున్నది. కేవలం ఎన్నికల రాజకీయాలకే పరిమితం కాకుండా ఉద్యమాల రూపంలో తిరిగి ప్రజల్లోకి వెళ్లేలా కార్యాచరణను రూపొందిస్తుంది. తద్వారా పార్టీ కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపాలని




చూస్తున్నది.నాడు ప్రత్యేక తెలంగాణ ఉద్యమం నాటి టీఆర్ఎస్ (ప్రసుతం బీఆర్ఎస్) ఆవిర్భావానికి కారణమైంది. ప్రజల ఆశ లు, ఆత్మగౌరవం, స్వపరిపాలన అనే నినాదాలతో ప్రారంభమైన ఆ ఉద్యమం ఒక పార్టీని మాత్రమే కాకుండా, ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పుడు అదే బీఆర్ఎస్ అధికారానికి దూరమైనా, ప్రజాఉద్యమాల ద్వారా మళ్లీ ప్రజల నాడిని తాకే ప్రయత్నం చేస్తోంది. దానికి బీసీ ఉద్య మం వేదిక కానున్నది. బీసీ ఉద్యమం తెలంగాణ రాజకీయాల్లో కొత్త చైతన్యాన్ని తీసుకొస్తున్నది.రిజర్వేషన్, ప్రాతినిధ్యం, కుల గణన వంటి అంశాలపై బీసీ వర్గాల్లో పెరుగుతున్న అసంతృప్తి

(మిగతా 2వ పేజీలో)



## కేంద్రంపై మండిపడ్డ మావోయిస్టులు.. మరో సంచలన నిర్ణయం

రాయ్‌పూర్, అక్టోబర్ 21: దేశంలో మావోయిస్టుల నిర్మూలన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరిపై ఆ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ క్రమంలో అక్టోబర్ 24వ తేదీన దేశవ్యాప్త బంద్‌కు మావోయిస్ట్ పార్టీ పిలుపునిచ్చింది. ఈ మేరకు అభయ్ పేరుతో కేంద్ర కమిటీ మంగళవారం ఒక లేఖను విడుదల చేసింది. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కగార్ యుద్ధాన్ని సాగిస్తూ.. మావోయిస్టులను హత్య చేయడానికి నిరసనగా ఈ బంద్‌కు పిలుపునిచ్చినట్లు కేంద్ర కమిటీ విడుదల చేసిన ఆ లేఖలో పేర్కొంది. మావోయిస్టుల హత్యలకు నిరసనగా అక్టోబర్ 23వ తేదీ వరకు నిరసన వ్యక్తం చేయాలని ఆ పార్టీ స్పష్టం చేసింది. ఆపరేషన్ కగార్ నిలిపి వేయడానికి దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమం నిర్మించాలని ఆ లేఖలో సూచించింది.

వాయిస్ టుడే

బుధవారం, అక్టోబరు 22, 2025

# బీసీ ఉద్యమానికి అండగా..

ఒక కొత్త సామాజిక శక్తిగా రూపుదిద్దుకుంటోంది. ఈ పరిణామాలను సానుకూల దిశగా మల్చుచుకునే అవకాశం ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ వచ్చింది. గతంలో ఉద్యమాలను ముందుండి నడిపించిన అనుభవం బీఆర్ఎస్ పార్టీకి ఒక మార్గదర్శకంలా ఉపయోగపడుతుంది. నాడు తెలంగాణ కోసం చేసిన పోరాటం ద్వారా రాష్ట్ర ప్రజలను బీఆర్ఎస్ ఏకం చేసింది. ఇప్పుడు బీసీల హక్కుల కోసం ఉద్యమం కూడా అదే వైఖరిని అవలంబించనున్నది.సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం కోటా అమలు చేస్తామని 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అధికారం చేపట్టాక బీసీ కోటా అమలుకు బిల్లు చేసింది. ఆ చట్ట సవరణ చేయడంలో బీజేపీ నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నది. కోటా అంశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని బీసీలు భావిస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం ఇటీవల చేపట్టిన కులగణనలో గందరగోళం, నిబంధనల అమలులో తడబాటు, రాజకీయ ప్రాతినిధ్యంలో నిర్లక్ష్యం.. బీసీ వర్గాల్లో తీవ్రమైన అసంతృప్తి వచ్చింది.ఆ రెండు పార్టీలకు ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను బీఆర్ఎస్ వ్యూహాత్మకంగా తనకు అనుకూలంగా మార్చుకుంటున్నది. మళ్లీ రాజకీయంగా పుంజుకునేందుకు ప్రయత్నిస్తున్నది. ప్రతిపక్షాల వైఫల్యాన్ని పరిగణనలోకి తీసుకుని బీసీ వర్గాల అసంతృప్తిని మద్దతుగా మార్చడం, ప్రజా సమస్యలను తన ప్రత్యేక గుర్తింపుగా ప్రజల ముందుకు తీసుకురావడమే ప్రధాన వ్యూహంగా అడుగులు వేస్తుందిస్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సఫలం కాలేదనే అభిప్రాయం ప్రజానీకంలో ఉంది. ఈ అభిప్రాయం బీఆర్ఎస్‌కు అనుకూలంగా మారుతున్నది. రాష్ట్రాన్ని పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ బీసీ రిజర్వేషన్ల అమలుకు పలు ప్రయత్నాలు చేసింది. ఆ దిశగా కేంద్ర ప్రభుత్వంతో కూడా సంప్రదింపులు జరిపింది. తర్వాత పరిణామాల్లో కోటా అమలు పెండింగ్‌లో పడింది. ఆ పార్టీ మొదటి నుంచీ బీసీలకు ప్రాధాన్యమిస్తూ వస్తున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక ప్రాతినిధ్యం కల్పించడం, బీసీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం వంటి నిర్ణయాలు బీసీల్లో ఆ పార్టీకి విశ్వసనీయతను పెంచాయి.బీసీ రిజర్వేషన్ల అంశం తెరపైకి వచ్చాక రాష్ట్రంలో మరోసారి రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. కులగణన, రిజర్వేషన్ పరిమితులు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై అసంతృప్తి నేపథ్యంలో బీసీ సమాజం తిరిగి బీఆర్ఎస్ వైపు చూడే అవకాశాలు పెరుగుతున్నాయి. రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలను బీఆర్ఎస్ కొత్త ఆయుధాలుగా మార్చుకునే సూచనలు కనిపిస్తున్నాయి.గతంలో బీసీలకు ప్రత్యేక గుర్తింపు, పథకాలు,




రాజకీయ అవకాశాలు ఇచ్చిన పార్టీగా బీఆర్ఎస్ తన బలాన్ని మళ్లీ గుర్తు చేయాలనే యత్నంలో ఉంది. బీసీ ఉద్యమం ఇప్పుడు కేవలం సామాజిక డిమాండ్ మాత్రమే కాకుండా బీఆర్ఎస్ రాజకీయ పునరుద్ధరణకు దారితీయగల అవకాశంగా మారింది. ఈ అవకాశాన్ని సరిగ్గా వినియోగించుకుంటే బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం వస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారుతెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ ప్రస్తుతం ఒక స్పష్టమైన వ్యూహాన్ని ప్రదర్శిస్తున్నది. రాష్ట్ర మళ్లీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నది. కేవలం ఎన్నికల సమయం మాత్రమే కాకుండా ప్రజా సమస్యలను పట్టించుకుని, పరిష్కారానికి గళమెత్తడం, సామాజిక ఉద్యమాలను పార్టీ బలంగా మార్చుకునే దిశగా అడుగులు వేస్తున్నది. ప్రజల ఆవేదనను సానుకూలంగా మార్చుకుంటూ మళ్లీ ప్రజల మద్దతు పొందే అవకాశాన్ని పెంచే ప్రయత్నం చేస్తుంది.దీంతోపాటు పాలక పక్షాల వైఖరి, ప్రభుత్వ నిర్లక్ష్యం, అన్ని వర్గాల అసంతృప్తి బీఆర్ఎస్‌కు వ్యూహాత్మకంగా ఉపయోగపడుతున్నాయి. ప్రజాఉద్యమాల నుంచి వచ్చిన సామాజిక చైతన్యాన్ని తమకు అనుకూలంగా మార్చుకుని, కేడర్‌ను ఉత్సాహపరిచి మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు గులాబీ శ్రేణులు ఉవ్విళ్లూరుతున్నాయి.


# సీఎంగా ఆయనకే మద్దతు

## కానీ...స్థానిక ఎన్నికల్లో మాత్రం..

**హైదరాబాద్, అక్టోబరు 21, (వాయిస్ టుడే)**

బిసి రిజర్వేషన్లు ఖరారు కాకపోవడంతో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థలు ఆగిపోయాయి. కానీ తెలంగాణ రాజకీయాలు మాత్రం హాట్ హాట్ గా సాగుతున్నాయి. దీనికి ప్రధాన కారణం జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఉప ఎన్నికలు. ఈ నియోజకవర్గంలో మొన్నటిదాకా ఎమ్మెల్యేగా ఉన్న మాగంటి గోపీనాథ్ అనారోగ్యం వల్ల కన్నుమూశారు. దీంతో ఈ నియోజకవర్గంలో అనివార్యంగా ఉప ఎన్నిక వచ్చింది. ఈ ఉపఎన్నిక అటు భారత రాష్ట్ర సమితికి.. ఇటు అధికార కాంగ్రెస్ పార్టీకి సవాల్ గా నిలిచింది. దీంతో రెండు పార్టీలు హోరా హోరీగా పోరాడుతున్నాయి. బిజెపి తన అభ్యర్థిని పోటీలో నిలిపినప్పటికీ.. ప్రధాన పోరు మాత్రం కాంగ్రెస్, గులాబీ పార్టీ మధ్యలోనే ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు.గులాబీ పార్టీ తన అభ్యర్థిగా మాగంటి సునీతను రంగంలో నిలిపింది. కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్ ను పోటీలో ఉంచింది. ఈ రెండు పార్టీలు గెలుపును అత్యంత సవాల్ గా తీసుకున్న నేపథ్యంలో పోటీ హోరా హోరిగా సాగే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే ఈ రెండు పార్టీలు ప్రచారాన్ని వేగవంతం చేశాయి. భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఈ పోటీని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. క్షేత్రస్థాయిలో ఆయన విస్తృతంగా పర్యటిస్తున్నారు. కార్యకర్తలను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.ఈ నియోజకవర్గంలో నవీన్ యాదవ్ గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు ఆయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన తన గెలుపుపై బలమైన నమ్మకంతో ఉన్నారు. నవీన్ యాదవ్ కు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ మద్దతు పలికారు. దీంతో గెలుపు తనదేనని నవీన్ యాదవ్ చెబుతున్నారు. గెలుపు, ఓటముల విషయం పక్కన పెడితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పరిస్థితి ఎలా ఉంది? అక్కడి ఓటర్లు ఏమనుకుంటున్నారు.. ఎవరు గెలిచే అవకాశం ఉంది.. ఈ అంశాలపై ఆర్ఆర్ పొలిటికల్ సర్వేస్ అనే సంస్థ ఒక సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా ఎవరు ఉండాలనే అంశంపై ప్రజలను అభిప్రాయం కోరితే 33.35% ఉంది సునీతకు జై కొట్టారు. నవీన్ యాదవ్ కు ఓటు వేస్తామని 49.55 శాతమంది చెప్పారు.. 12.5 శాతం మంది తెలియదు, చెప్పలేము అనే సమాధానం వెల్లడించారు..పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి అనే అంశాలను ప్రస్తావిస్తే.. రేవంత్ రెడ్డికి అనుకూలంగా 19.79 శాతం మంది, కెసిఆర్ కు అనుకూలంగా 67.70 శాతం మంది సమాధానం చెప్పారు. తెలియదు, చెప్పలేమని 12.5 శాత మంది సమాధానం చెప్పారు.మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసే సత్తా ఎవరికి ఉందనే ప్రశ్నకు.. కాంగ్రెస్ పార్టీకి 18.75 శాతం మంది అనుకూలంగా సమాధానం చెప్పారు.. గులాబీ పార్టీకి అనుకూలంగా 32.44 శాతం మంది, బిజెపికి 3.12 శాతం మంది అనుకూలంగా సమాధానం చెప్పారు. తెలియదు, చెప్పలేమనే సమాధానాన్ని 12.5 మంది చెప్పారు..తెలంగాణ రాష్ట్రంలో తదుపరి ముఖ్యమంత్రిగా ఎవరు ఉండాలనే ప్రశ్నకు రేవంత్ రెడ్డికి అనుకూలంగా 20.3 శాతం మంది, కెసిఆర్ కు 66.66 శాతం మంది, బండి సంజయ్ కి 7.29 శాతం మంది, కిషన్ రెడ్డికి అనుకూలంగా 1.29 శాఖ మంత్రి అనుకూలంగా సమాధానం చెప్పారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీల వారీగా చూసుకుంటే కాంగ్రెస్ పార్టీకి 50.65 శాతం, గులాబీ పార్టీకి 32.46%, బీజేపీ కి 11.99 శాతం, హెచ్ వై సీ కి 1.03 శాతం, ఇతరులు 1.8%, నోటాకు 2.8 శాతం మంది అనుకూలంగా సమాధానం చెప్పారు..మొత్తంగా ఈ సర్వేలో కేసీఆర్ పరిపాలన కాలంలో సంక్షేమం, అభివృద్ధి పై ప్రజల్లో సానుకూల స్పందన వ్యక్తమవుతోంది. ఇదే క్రమంలో మాగంటి సునీత పై సానుభూతి ఉన్నప్పటికీ.. ఎందుకనో ప్రజలు ఓటు వేయడానికి నిరాకరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన కాలంలో ప్రజలలో తీవ్రమైన వ్యతిరేకత ఉన్నప్పటికీ.. నవీన్ యాదవ్ గతంలో పోటీ చేసి రెండుసార్లు ఓడిపోయిన నేపథ్యంలో సానుభూతి, సామాజిక సేవా కార్యక్రమాల వల్ల ఆయనను ప్రజలు ఆమోదిస్తున్నారు. ఆయన ఈ నియోజకవర్గంలో కులాలతో సంబంధం లేకుండా ప్రజలతో మమేకమయ్యారు. అనేక కార్యక్రమాలు చేపట్టారు.. వాస్తవానికి నవీన్ యాదవ్ కాకుండా మరొకరు గనుక పోటీలో ఉండి ఉంటే కచ్చితంగా కాంగ్రెస్ ఓడిపోయేదని.. కేవలం ఆయన వ్యక్తిగత చరిష్మా వల్ల మాత్రమే ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని విశ్లేషకులు అంటున్నారు. స్థూలంగా నవీన్ యాదవ్ ఈ నియోజకవర్గంలో 30 నుంచి 36,000 వరకు ఓట్ల మెజారిటీతో విజయం సాధించే అవకాశాలున్నట్టు ఆర్ఆర్ పొలిటికల్ సర్వేస్ సంస్థ సర్వేలో తేలింది.


## వచ్చే ఏడాది నాటికి మావోయిజం అంతం



న్యూఢిల్లీ, అక్టోబరు 21 : దేశంలో మావోయిజంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిజాన్ని దేశం నుంచి పూర్తిగా నిర్మూలిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఈరోజు ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.భద్రతా బలగాల సమష్టి కృషితో గత కొన్నేళ్లుగా మంచి ఫలితాలు వస్తున్నాయని రాజ్‌నాథ్ తెలిపారు. ఈ ఏడాది కూడా పలువురు అగ్రశ్రేణి నక్సలైట్లను మట్టుబెట్టినట్లు వెల్లడించారు. మావోయిజం ప్రభావిత జిల్లాల సంఖ్య కూడా గణనీయంగా తగ్గిందని, మిగిలిన కొన్ని ప్రాంతాలను కూడా వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తిస్థాయిలో మావోయిస్టు రహితంగా మారుస్తామని ఆయన స్పష్టం చేశారు. “ఈ సమస్య జాడలు కూడా లేకుండా పోతాయని దేశం మొత్తం నమ్మకంతో ఉంది” అని ఆయన అన్నారు.ఒకప్పుడు ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో మావోయిజం పెను సమస్యగా ఉండేదని గుర్తుచేశారు. కానీ, ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని, ఒకప్పుడు నక్సలైట్ల హింసతో వణికిపోయిన ప్రాంతాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోందని వివరించారు. “గతంలో రెడ్ కారిడార్లుగా పేరుపొందిన ప్రాంతాలు ఇప్పుడు గ్రోత్ కారిడార్లుగా రూపాంతరం చెందుతున్నాయి” అని ఆయన పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, రహదారులు వంటి మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు.ఢిల్లీలోని జాతీయ పోలీసు స్మారక చిహ్నం వద్ద జరిగిన పోలీసు సంస్మరణ దినోత్సవంలో రాజ్‌నాథ్ పాల్గొన్నారు. 1959లో లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద చైనా సైనికుల దాడిలో ప్రాణాలు అర్పించిన 10 మంది పోలీసుల త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మావోయిజాన్ని అంతం చేయడంలో పోలీస్, సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్, స్థానిక యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తున్న తీరు ప్రశంసనీయమని కొనియాడారు. వారి అవిశ్రాంత కృషి వల్లే ఈ సమస్య చరిత్రగా మిగిలిపోతోందని అన్నారు.ప్రధాని మోదీ నాయకత్వంలో పోలీసు బలగాల ఆధునికీకరణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాజ్‌నాథ్ తెలిపారు. వారికి అత్యాధునిక ఆయుధాలు, డ్రోన్లు, నిఘా వ్యవస్థలు, ఫోరెన్సిక్ ల్యాబ్‌ల వంటి సాంకేతికతను అందిస్తున్నామని చెప్పారు. బలమైన పోలీసు వ్యవస్థతోనే బలమైన దేశ నిర్మాణం సాధ్యమని ఆయన పేర్కొన్నారు.

## పాక్‌కు చుక్కలు చూపించాం

### ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడి



పనాజీ: ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత త్రివిధ దళాలు అద్భుతమైన సమన్వయంతో పనిచేసి, అతి తక్కువ సమయంలోనే పాకిస్తాన్‌ను మోకాళ్లపై నిలబెట్టాయని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. మన సైన్యం పాకిస్తాన్‌ను భయకంపితులను చేసిందన్నారు. వాయుసేన నైపుణ్యాలు, నావికాదళం ధైర్యసాహసాలు పొరుగుదేశానికి చుక్కలు చూపించాయని తెలిపారు. ప్రధాని మోదీ గోవా తీరంలో స్వదేశీ యుద్ధ విమాన వాహకనౌక ‘ఐఎన్ఎస్ విక్రాంత్’పై నావికాదళంతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ఆయన ఆదివారం సాయంత్రం ఇక్కడికి చేరుకున్నారు. రాత్రంతా ఐఎన్ఎస్ విక్రాంత్‌లోనే ఉన్నారు. సోమవారం ఉదయం యోగా చేశారు. నావికా దళం జవాన్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. సాంస్కృతిక కార్యక్రమాన్ని వీక్షించారు. నేవీ అధికారులు, సిబ్బంది దేశభక్తి గీతాలు ఆలపించారు. ఆపరేషన్ సిందూర్‌లో సైనిక దళాల విజయానికి గుర్తుగా ప్రత్యేకంగా రాసిన పాటను సైతం వారు ఆలపించారు. నేవీ సిబ్బందికి ప్రధాని మోదీ మిఠాయిలు తినిపించారు. విందు భోజనం చేశారు. పగటిపూట, రాత్రిపూట ఐఎంఐ%-%27 యుద్ధ విమానాల టేకాఫ్, ల్యాండింగ్‌ను స్వయంగా తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశీయంగా నిర్మించుకున్న ఐఎన్ఎస్ విక్రాంత్ నౌక ఆత్మనిర్భర్ భారత్‌కు శక్తివంతమైన ప్రతీక అని అభివర్ణించారు. ఈ నౌకను మన నావికాదళానికి అప్పగించడం ద్వారా వలసవాద పాలన నాటి ఆనవాళ్లను వదిలించుకున్నామని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో ఐఎన్ఎస్ విక్రాంత్ పాకిస్తాన్‌కు నిద్రలేని రాత్రుళ్లు మిగిల్చిందని అన్నారు. శత్రువును కాళ్లబేరానికి తీసుకొచ్చిందని కొనియాడారు. ఇది కేవలం యుద్ధనౌక కాదని.. 21వ శతాబ్దంలో మన కఠోర శ్రమ, నైపుణ్యం, అంకితభావానికి ఉదాహరణ అని స్పష్టం చేశారు.



## బీజేపీ అభ్యర్థిని నిండు మనసుతో గెలిపించాలి: ఎంపీ ఈటల

హైదరాబీఆద్ : జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి నామినేషన్ ర్యాలీలో మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గోని మాట్లాడారు. కిషన్ రెడ్డి కి ఓట్లు వేసి ఆశీర్వదించిన నియోజకవర్గంలో జూబ్లీహిల్స్ ఉంది. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా లంకెల దీపక్ రెడ్డి ని నిండు మనసుతో ఆశీర్వదించాలని ఈరోజు వారి నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలకు, నాయకులకు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలందరికీ కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ 20 రోజులు కార్యకర్తలందరూ కూడా ప్రతి ఇంటికి వెళ్లి... ఈ దేశం సురక్షితంగా, సుభిక్షంగా ఉండాలంటే, దోపిడీ పాలన అంతం కావాలంటే భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుంది. తెలంగాణ ప్రజానీకమంతా జూబ్లీహిల్స్ లో ఏం జరుగుతుందో అని చూస్తున్న తరుణంలో జూబ్లీహిల్స్ ప్రజానీకమంతా విజ్ఞులు కాబట్టి ఆలోచన చేసి భారతీయ జనతా పార్టీని గెలిపించాలని కోరుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, , ఎంపీలు రఘునందన్ రావు, విశ్వేశ్వర్ రెడ్డి, శాసనసభ్యులు పాయల్ శంకర్, , శాసన మండల సభ్యులు మల్కా కొమురయ్య, , ఏవిఎన్ రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## యూసుఫ్ గూడ బస్తీ దవాఖానను సందర్శించిన బీఆర్ఎస్ నేతలు

పేర్కొన్నారు.ఈ దవాఖానకు డాక్టరును కేటాయించలేదని, బీఆర్ఎస్ నాయకులు తనిఖీకి వస్తుండడంతో హడావుడిగా ఒక డాక్టరును పంపించారని, ఆమెకు ఒక సహాయకులు కూడా లేరన్నారు.కేసీఆర్ హ యాంలో సిబ్బందితో, వైద్య సహాయం కోసం వచ్చే వారితో దవాఖానాలు కిటకిటలాడేవని ఎంపీ రవిచంద్ర వివరిం చారు.తప్పుపట్టిన కత్తెరలు,దుమ్ముపట్టిన పరికరాలు,కాలం చెల్లిన మందులు,రక్త పరీక్షలు చేశాక 72 గంటల వరకు రిపోర్టులు అందకపోవడంతో స్థానికులు ఆస్పత్రికి రావడం పూర్తిగా తగ్గిపోయిందని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తం చేశారు.కేసీఆర్ హయాంలో అందజేసిన మందులు, కవర్స్, పేపర్స్, పరికరాలు తప్ప ఈ ప్రభుత్వం సరఫరా చేసినవేవి లేవన్నారు.కనీసం నీళ్ల వసతి కూడా లేదని, డాక్టర్,నర్సుకు ఆరు నెలల నుంచి జీతాలు కూడా రాకపోవడం తీవ్ర విచారకరమని ఎంపీ వద్దిరాజు చెప్పారు.ఇప్పటికైనా వసతులు మెరుగుపర్చి పేదలకు సత్వర వైద్య సేవలు అందేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రవిచంద్ర, కౌశిక్‌రెడ్డి,సునీతల వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆశీస్ కుమార్ యాదవ్, వాసాల వెంకటేష్, పర్వతం సతీష్, కోట్ల వినోద్, పవన్ రెడ్డి, ప్రసాద్ చౌదరి తదితరులు ఉన్నారు.

## రేవంత్, కొండా మధ్య కాంప్రమైజ్

చేకూరింది. ఈ నేపథ్యంలోనే సుస్మిత, సురేఖతో భట్టి విక్రమార్క, మీనాక్షి నటరాజన్ చాలాసేపు మాట్లాడారు. ఆ తర్వాత ఒకరోజు గ్యాప్ తోనే కొండ మురళి, కొండ సురేఖ దంపతులు జూబ్లీహిల్స్ లో ముఖ్యమంత్రి ఇంటికి వచ్చారు. ఆ సమయంలో భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షుడు అక్కడే ఉన్నారు.. సుస్మిత చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపిన నేపథ్యంలో.. కొండ దంపతులు ముఖ్యమంత్రిని కలవడం చర్చనీయాశంగా మారింది. మరోవైపు కొండ మురళి కూడా ఆ మధ్య విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి పై ఒక్క విమర్శ కూడా చేయలేదు. పైగా తనకు ఎమ్మెల్సీ ఇస్తారని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని.. ముఖ్యమంత్రి మీద తనకు ప్రగాఢమైన నమ్మకం ఉందని మురళి పేర్కొన్నారు. ఈ పరిణామాలు మొత్తం ఇటీవల కాలంలో తెలంగాణ రాజకీయాలలో సంచలనంగా మారాయి.జూబ్లీహిల్స్ ఎన్నికల ముందు ఇదంతా చేరడంతో ఒక రకంగా అధికార పార్టీ తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్నది. నష్ట నివారణ చర్యలలో భాగంగా పార్టీ నాయకత్వం రంగంలోకి దిగడంతో కొండా దంపతులు మెత్తబడినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రితో సంధికి ఓకే చెప్పినట్టు సమాచారం. ఫలితంగా దీపావళి రోజు ముఖ్యమంత్రి ఇంటికి వచ్చి మాట్లాడారని.. ఇక వివాదం ముగిసినట్టేనని తెలుస్తోంది.

## కవిత గేమ్ ప్లాన్

వర్కౌట్ అయింది. ఎందుకంటే ఆ ఆందోళనలలో కల్వకుంట్ల కవిత పెద్ద కుమారుడు ఆదిత్య రావు పాల్గొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. వాస్తవానికి కల్వకుంట్ల కవిత తన రాజకీయ ప్రయాణాన్ని స్పష్టం చేయకముందే కొడుకును రంగంలోకి దించడం విశేషం. ఆదిత్య రావు విదేశాలలో చదువుకున్నాడు. ఇటీవల ఇండియాకు వచ్చాడు. ఆమధ్య కల్వకుంట్ల కవిత జైలుకు వెళ్ళినప్పుడు కుటుంబానికి అండగా ఉన్నాడు. పలుమార్లు ఢిల్లీకి వెళ్లి తల్లిని పరామర్శించి వచ్చాడు. ఇప్పుడు ఏకంగా తల్లికి తోడుగా రోడ్డుమీదికి వచ్చాడు. తల్లి రాజకీయ పార్టీని ఏర్పాటు చేయకపోయినప్పటికీ.. తన వంతు బాధ్యతగా జాగృతి సంస్థ తరఫున ఆందోళనలో పాల్గొన్నాడు. వాస్తవానికి జాగృతి కొంతకాలంగా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. పూలే విగ్రహాన్ని అసెంబ్లీ లేదా సచివాలయంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తోంది.

## మరో ఉప ఎన్నికల వేడి

అంజన్ కుమార్ యాదవ్, సీఎన్ రెడ్డి, వీ. హన్మంతరావు, అజారుద్దీన్, విజయశాంతి, బాబా ఫసీయద్దీన్ వంటి ప్రముఖులకు కూడా ప్రచార బాధ్యతలు అప్పగించారు. ఈ బృందం జూబ్లీహిల్స్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేయనుంది.అయితే ఈ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ఒక పేరు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. దానం నాగేందర్ పేరును కూడా కాంగ్రెస్ పార్టీ తమ స్టార్ క్యాంపెయినర్‌గా నియమించడం చర్చనీయాశంగా మారింది. దానం నాగేందర్ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచి.. పార్టీ ఫిరాయించి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ తర్వాత పార్లమెంట్ ఎన్నికల్లోనూ సికింద్రాబాద్ నుంచి హస్తం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అయితే పార్టీ ఫిరాయింపులపై సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు స్పీకర్ ఇప్పటికే దానం నాగేందర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ చేపట్టారు.బీఆర్ఎస్ ఈ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేస్తోంది. తాజాగా దానం నాగేందర్ పేరును స్టార్ క్యాంపెయినర్‌గా చేర్చడం ద్వారా ‘ఫిరాయింపుల వివాదం’ మరోసారి తెరపైకి వచ్చింది. ఈ నిర్ణయం ద్వారా దానం నాగేందర్ అనర్హత వేటుకు గురైతే.. ఖైరతాబాద్ నియోజకవర్గానికి మరో ఉప ఎన్నికకు కూడా కాంగ్రెస్ సిద్ధమేనని పరోక్షంగా హింట్ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఈ ఉప ఎన్నిక ప్రచారంలో దానం నాగేందర్ పాత్ర.. ఫిరాయింపుల అంశాన్ని మరింత వేడెక్కించే అవకాశం ఉంది

# ఆశ్వ రతంపై ఉరంగింపుగా వచ్చి నామినేషన్ దాకలుచేసిన డాక్టర్ కే. వీర భోగ వసంతరాయులు ప్రజాపతి




జూబ్లీహిల్స్, 21 అక్టోబర్( వాయిస్ టుడే) : శాలివాహన చక్రవర్తి గెటప్ లో డాక్టర్ కె వీర భోగ వసంత రాయులు మంగళవారం రోజు జూబ్లీహిల్స్ కానిస్టెన్సీ ఉప ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఆన్లైన్ నామినేషన్ విధానాన్ని ఉపయోగించుకున్న మొట్టమొదటిగా మరియు ఒకేఒక వ్యక్తిగా డాక్టర్ కె వీరబోగ వసంతరాయులు గారిని రిటర్నింగ్ ఆఫీసర్ అభినందించడం జరిగింది.

సమస్యలను ప్రశ్నిస్తూ డబ్బు ప్రభావం లేనటువంటి స్వచ్ఛమైన ఎన్నికలు జరగాలని ప్రజల కోసం పనిచేసేటువంటి వ్యక్తులనే ఎన్నుకోవాలని గతంలో మునుగోడు, ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి రాజకీయాల్లో జరుగుతున్న ధన ప్రభావాన్ని పూర్తిగా నిర్మూలించి స్వచ్ఛమైన రాజకీయాలకి నాంది పలకాలని ముఖ్యంగా యువతకి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కోరుకోవడం జరిగింది.కొన్ని ఏళ్ళ క్రితమే శక పురుషుడు అయినటువంటి శాలివాన చక్రవర్తి భారతదేశం మొత్తాన్ని ఏలినటువంటి గొప్ప చక్రవర్తిగా మనం చరిత్రలో చదువుకున్నాం కానీ నేడు అదే కులానికి చెందినటువంటి మేము దక్షిణ ప్రజాపతి వంశస్తుల మైనటువంటి మేము ఈరోజు అసెంబ్లీలో ఏడు శాతం ఉన్నవాళ్లు 45% ఉంటే 10% ఉన్న మా కులం నుంచి ఒక్కరు కూడా ఇంతవరకి అసెంబ్లీలో అడుగు పెట్టకపోవడం బాధాకరం. ప్రభుత్వాలు నామినేటెడ్ పదవులు కూడా ఇవ్వడానికి మొగ్గు చూపకపోవడం చాలా దుర్మార్గంమైనటువంటి అంశంగా భావిస్తూ శాలివాహనులైనటువంటి కుమ్మరి సమాజానికి సమానమైన వాటా ఇవ్వాలని అన్ని రాజకీయ పదవుల్లో రాజకీయ అంశాల్లో అవకాశాలు కల్పించాలని అందుకు నేను సమాజంలోని చైతన్యం కోసం ముందు ముందు ఎన్నికల్లో పోటీ చేస్తూనే ఉంటానని స్వచ్ఛమైన ఓటర్లు అర్థం చేసుకొని నాకు మీ అమూల్యమైన ఓటు వేసి నూతన రాజకీయాలకు నాంది పలకాలని కోరుకుంటానని తెలిప్యారు..



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 21(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన ఎడిగికొట్ల మాధురి, కట్టుల మార్కండయ్య గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి తన నివాసం వద్ద యాభైవేల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు..

అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... సిఎంఆర్ఆఫ్ నిరుపేదలకు అండగా మారిందాన్నారు.

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అలాగే మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుంన్నారని కొనియాడారు. ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయ్, రఘు గౌడ్, చోటు, యాదగిరి, సురేష్, విజయ్, రవి, మరియు లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేంనరేందర్ రెడ్డికి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్( వాయిస్ టుడే ప్రతినిధి ):- రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని ఉప్పల్ ,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ,వజ్రేష్ యాదవ్ టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్స రెడ్డి బూపతి రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సలహాదారులు వేంనరేందర్ రెడ్డికి పరమేశ్వర్ రెడ్డి,వజ్రేష్ యాదవ్,బూపతి రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలతో సత్కరించారు.

## పరికె చెరువు కబ్జాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి విజ్ఞప్తి



కుత్బుల్లాపూర్ అక్టోబర్ 21( వాయిస్ టుడే): 126వ డివిజన్ జగద్గిరిగుట్ట పరిధిలోని భూదేవి హిల్స్‌లో ఉన్న పరికె చెరువు కబ్జాలకు గురవుతున్న నేపథ్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి భూదేవి హిల్స్‌ను సందర్శించి, చెరువును కబ్జా చేసే వ్యక్తులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మరియు హైడ్రా కమిషనర్ కోరారు. అలాగే, చెరువు చుట్టూ కంచ వేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా సుందరీకరణ పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, రషీద్, కృష్ణ గౌడ్, లక్ష్మ రెడ్డి, గోరె భాయ్, నరేందర్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ చంద్రయ్య , బేకు శ్రీనివాస్, పండరి, సోమన్నా శ్రీధర్ రెడ్డి, ఎం.డి. జాకీర్, సంతోష్, ఎం.డి. లాయక్, పెరిక శివ, భరత్ గౌడ్, వేణు గౌడ్, పిల్లి ఆంజనేయులు, మహిళా నాయకులు కౌసల్య, అనిత రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



## సిఐ మల్లేశం భాగ్యరథి డిగ్రీ కాలేజీ విద్యార్థులను అభినందిస్తూ, రక్తదానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 21(వాయిస్ టుడే): గత అక్టోబర్ 18న జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో జరిగిన రక్తదాన శిబిరంలో చింతల్ భాగ్యరథి డిగ్రీ కాలేజీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, సమాజానికి తమ సేవను అందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఈ సేవాతత్పరతను అభినందించేందుకు జీడిమెట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేశం కాలేజీని సందర్శించారు. సిఐ మల్లేశం విద్యార్థులను అభినందిస్తూ, రక్తదానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. రక్తదానం ద్వారా ఎన్ని ప్రాణాలు రక్షించబడతాయో, ప్రతి యువకుడు సంవత్సరానికి కనీసం ఒకసారి రక్తదానం చేయడం ద్వారా సమాజానికి ఎంతగానో ఉపయోగపడతాడని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

అలాగే ఆయన మాట్లాడుతూ, సోషల్ మీడియా ప్రభావం వల్ల యూత్ తప్పుదారిలో పడకుండా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. తాను అనుభవించిన కొన్ని క్రిమినల్ కేసుల ఉదాహరణలను ప్రస్తావిస్తూ, చిన్న తప్పులు జీవితాలను ఎలా నాశనం చేస్తున్నాయో వివరించారు. యువతలో ఆలోచన విధానం మారాలి, జీవితంలో స్పష్టమైన క్యారియర్ గోల్ పెట్టుకుని ఎదగాలని, తల్లిదండ్రులకు మరియు సమాజానికి మంచి పేరు తెచ్చే విధంగా ప్రవర్తించాలని ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగ్యరథి డిగ్రీ కాలేజీ డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ ప్రిన్సిపాల్ నవీన్ రాజ్ టీచింగ్ మరియు నాన్-టీచింగ్ సిబ్బంది, అలాగే పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, స్ఫూర్తి, మరియు సానుకూల ఆలోచనలకు నాంది పలికింది.

# జూబ్లీహిల్స్ ప్రజల ఆశీర్వాదంతో మాగంటి సునీతమ్మ భారీ విజయం సాధిస్తారు

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి**

**ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**

**అంబేద్కర్ నగర్‌లో మాగంటి సునీతమ్మ గారి ప్రచారం**

**పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- జూబ్లీహిల్స్ ప్రజల ఆశీర్వాదంతో మాగంటి సునీతమ్మ భారీ విజయం సాధిస్తారని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పేర్కొన్నారు.ఈరోజు సాయంత్రం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం భాగంగా సోమాజిగూడ డివిజన్లోని అంబేద్కర్ నగర్ లో నిర్వహించిన ఉపఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మా రెడ్డి,తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ పదేండ్లలో జూబ్లీహిల్స్ లో గోపన్న చేసిన అభివృద్ధి కనిపిస్తుంది.కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో పెద్దవాళ్లతో (దనవంతులతో) బేరసరాల కొరకు పేదవాళ్ళ ఇల్లు కూల్చుతున్నారని,పేదవాళ్ళని నిద్రపోనియడం లేదని వారు ఉండడానికి ఇల్లు లేకుండా హైడ్రో పేరుతో కూలగొడుతూ బతకనివ్వడం లేదని,కాంగ్రెస్‌ని ఈ ఎన్నికల్లో ఓడిస్తే, హైడ్రా అనేది పేదవారి వద్దకు దరిచేరదని, మాగంటి సునీతమ్మను గెలిస్తే ప్రభుత్వం కళ్ళు తెరిచి పేదల జోలికి వెళ్ళదని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. ఈ ప్రచారంలో మాజీ కార్పొరేటర్లు శేఖర్, ప్రభుదాస్, దేవేందర్ రెడ్డి మరియు నాయకులు అప్పు ఖాన్, ప్రదీప్ చౌదరి, డివిజన్ అధ్యక్షులు భూత్ అధ్యక్షులు, ఇన్చార్జీలు కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.




## చదువుతో పాటు ఆటలు కూడా విద్యార్థుల బంగారు భవిష్యత్తు తోడ్పడుతాయి

**M.M. షరీఫ్ కృష్ణవేణి విద్యాసంస్థల ఛైర్మన్**

SSMPE క్రీడా వార్షికోత్సవం FIESTA-2025 సికింద్రాబాదులో స్థానిక " జింఖానా క్రీడా ప్రాంగణం రెండు రోజుల పాటు జరిగిన ఆటల పోటీలలో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని వివిధ జిల్లాల నుంచి 65 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన MM షరీఫ్ కృష్ణవేణి విద్యాసంస్థల చైర్మన్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటుగా క్రీడలు కూడా విద్యార్థుల యొక్క బంగారు భవిష్యత్తు తోడ్పడుతాయి తెలియజేశారు.



## పుట్టిన రోజు సందర్భంగా కేటీఆర్ ఆశీస్సులు తీసుకున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 21(వాయిస్ టుడే): బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తన పుట్టిన రోజు సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎమ్మెల్యే శాలువాకప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కీ దీపావళి శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 21(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలు,పార్టీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేసారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ గ మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపి అందరి జీవితాలలో కొత్త వెలుగు నింపుకొని ముందుకు సాగాలని మనసారా కోరడం జరిగింది.



## టిపిసిసి అధ్యక్షునికి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన నర్సారెడ్డి భూపతి రెడ్డి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 21(వాయిస్ టుడే): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి మరియు కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ తో కలిసి పాల్గొన్న మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి.



## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 21(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాసంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యేలు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి చామకూర మల్లారెడ్డి ఎమ్మెల్సీలు నవీన్ రావు శంభీపూర్ రాజు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి హుజూర్ నగర్ ఇంచార్జి ఓ. నర్సింహా రెడ్డి హాజరై కెపి.వివేకానంద్ పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 22 అక్టోబరు 2025

## ఉమ్మడి రాష్ట్రాల తెలంగాణ, ఆంధ్ర రీజినల్ చైర్మన్ మరియు అడ్మిన్‌గా రంగు మల్లికార్జున్ గౌడ్



నాచారం (వాయిస్ టుడే):హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ చైర్మన్ తల్లూరి ప్రసన్న కుమార్ మంగళ వారం తెలంగాణ రాష్ట్రానికి చెందిన కరాటే రంగు మల్లికార్జున్ గౌడ్ ఉమ్మడి రాష్ట్రాల తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రీజినల్ చైర్మన్ మరియు అడ్మిన్‌గా నియమించారు తల్లూరి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ మల్లికార్జున్ గౌడ్ గత 30 సంవత్సరాల పైగా రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తూ సోషల్ వర్క్‌ని గమనిస్తూ ఉమ్మడి రాష్ట్రాల 18 సంవత్సరాల కరాటే అసోసియేషన్లకు అధ్యక్షుడిగా వారు నిర్వహించగా మరియు ఎంతోమందికి జీవనోపాధితోపాటు వారి సూచన మేరకు ప్రతి ఒకరి ఎదుగుదలకు తన తోచిన విధంగా సూచనలు సలహాలు ఇస్తూ ఆర్గనైజేషన్లకు ఎంతో కట్టుబడి ముందుకు వెళు తూ ఉమ్మడి రాష్ట్రాలలో స్పోర్ట్స్ విభాగంలో ఏ కార్యక్రమం నిర్వహించిన తను ఏమీ ఆశించకుండా ఆ నిర్వాహకులకు తోడుగా సహాయపడుతూ వచ్చిన విద్యార్థి విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారు చేస్తున్న సేవలను గమనిస్తూ ముందంజలో ఉండేందుకు వారి యొక్క ప్రయత్నాన్ని గుర్తించి హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా లో వారికి రీజినల్ చైర్మన్ , అడ్మిన్ బాధ్యతలను అప్పజెప్పడం జరిగినది. కరాటే మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ ఇంత గొప్ప అవకాశాన్ని నా కల్పించిన నేషనల్ చైర్మన్ ప్రసన్నకుమార్ గారికి మరియు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా HRPCI సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ భవిష్యత్తులో కార్యచరణపై అందరితో స్వయభావంతో ముందుకు వెళ్తానని రెండు రాష్ట్రాల్లో HRPCI సంస్థని అభివృద్ధి పరిచేందుకు ప్రజలకు చైతన్యం తెచ్చే విధంగా ముందుకు వెళ్తానని తెలియజేశారు.




## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీశాఖ ఐటీ అడ్వైజర్ పెన్నమరెడ్డి నాగబాబు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ కుమార్

కూకట్ పల్లి, అక్టోబర్ 21(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ కూకట్‌పల్లి నియోజకవర్గము జనసేన పార్టీ ఆఫీసులో నూతనంగా నియమితులైన ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ ఐటీ అడ్వైజర్ జనసేన నాయకులు పెన్నమరెడ్డి నాగబాబు పుట్టినరోజు సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ముమ్మారెడ్డి ప్రేమకుమార్ జనసైనికులు, వీరమహిళలు సమక్షంలో నాగబాబుతో కేక్ కట్ చేసి వారిని శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మరియు వీర మహిళలు మరియు మిత్రులు పాల్గొన్నారు.




## పోలీస్ సిబ్బంది తో దీపావళి జరుపుకున్న ఎస్.ఎస్.ఎస్ యువసేన సభ్యులు

నాచారం (వాయిస్ టుడే):దీపావళి పండుగను పురస్కరించుకుని లిఎస్.ఎస్.ఎస్ యూవసేన వ్యవస్థాపకుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ సైనికుడు మామిడాల సంతోష్ రెడ్డి నాచారం పోలీస్ స్టేషన్ సిబ్బందికి మిఠాయిలు, టపాకాయలు పంపిణీ చేసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతి, సౌభ్రాతృత్వ వాతావరణం కోసం నిరంతరం శ్రమిస్తున్న పోలీస్ సిబ్బందికి మన సమాజం ఎప్పుడూ రుణపడి ఉంటుందన్నారు.వారి సేవలు దేశానికి పునాదుల వంటివి అని తెలిపారు. సమాజం సురక్షితంగా ఉందంటే ఆది పోలీసుల కృషి అన్నారు.ఈ కార్యక్రమంలో నాచారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మామిడాల రాజా రెడ్డి, ఇంటెలెక్చువల్ ఫోరమ్ జేఏసీ కన్వీనర్ రాంబాబు,ఎస్ ఎస్ ఎస్ యూవసేన సభ్యులు ముసుకుల లోకేందర్ రెడ్డి, మహేష్, లక్ష్మణ్, రాజశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీవన్, సాయి ప్రసాద్, విజయ్ సింగ్, అరెల్లా శ్రీధర్, శ్రీకాంత్, అక్షంత్ పడాల, రాజు, గణేష్, సతీష్ పాల్గొన్నారు.



## మల్లాపూర్‌లో ఘనంగా సదర్ మేళా ఉత్సవాలు

నాచారం (వాయిస్ టుడే): దీపావళి పర్వదినం సందర్భంగా మల్లాపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ సమ్మేళన ఉత్సవ్ 2025 ఘనంగా నిర్వహించారు. దున్నపోతులను అందంగా ముస్తాబు చేసి భాజా భజంత్రీలతో, డప్పు చప్పుళ్ళు డీజేతో డాన్సుల తో దున్నపోతులను ఊరేగించారు. ఈ ఊరేగింపులో యువత డ్యాన్సులు చేస్తూ సందడి చేశారు. యాదవులు యాదవ సంఘం నాయకులు కార్యకర్తలతో పాటు స్థానిక ప్రజలందరూ ఈ సదర్ ఉత్సవాల్లో భాగస్వామ్యం అయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యాదవ సంఘం సభ్యుల ను శాలువాతో సన్మానించారు.





# ఘనంగా ఎంపీ వద్దిరాజు మనవరాలు నామకరణోత్సం

## పలువురు ప్రముఖుల హాజరు

హైదరాబాద్ (వాయిస్ టుడే): బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మనవరాలు నామకరణోత్సవం (బారసాల)మాదాపూర్ దసపల్లా కన్వెన్షన్ హాలులో మంగళవారం రాత్రి ఘనంగా జరిగింది.రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతుల కుమారుడు నిఖిల్ చంద్ర-అనీల దంపతుల చిన్న కూతురు బారసాల (21వ రోజు) కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ప్రముఖుల ఆశీస్సులు, ఆనందోత్స వాల మధ్య జరిగింది. ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు కే.ఆర్.సురేష్ రెడ్డి,దీవకొండ దామోదర్ రావు, డాక్టర్ కోవా లక్ష్మణ్, మాజీ మంత్రులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, వీ.శ్రీనివాస్ గౌడ్,సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్ రావు,తాతా మధు, డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్,మాజీ ఎంపీలు వీ.హనుమంతరావు, బడుగుల లింగయ్య యాదవ్,మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్,మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ తదితర ప్రముఖులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.అలాగే,జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వీరమల్ల ప్రకాష్,పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు సీ.విఠల్, ఖమ్మం జెడ్పీ మాజీ



చైర్మన్ లింగాల కమల్ రాజ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్,గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ కన్వీనర్ సంగని రజనీకాంత్, సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు, ప్రముఖులు డాక్టర్ పుంజాల వినయ్ కుమార్, మీసాల చంద్రయ్య, ఆకుల గాంధీ,పారా నాగేశ్వరరావు, బాలకిషన్, ఏసీపీ సాధుల సారంగపాణి,శీలంశెట్టి వీరభద్రం, మంగళారపు లక్ష్మణ్, మరికల్ పోత సుధీర్ కుమార్, చెరుకూరి శేషగిరిరావు,ఆకుల రజిత్ కుమార్,వాసాల వెంకటేష్, ఇసంపల్లి వెంకన్న,వనమా రాఘవ, తీగల విజయ్, గుండ్లపల్లి శేషగిరిరావు, బీఆర్ఎస్ నాయకులు బమ్మెర రాంమూర్తి, బోయిళ్ల విద్యాసాగర్, కాంగ్రెస్ నాయకుడు శాఖమూరి రమేష్ తదితరులు అక్షింతలు వేసి చిన్నారికి ఆశీస్సులు అందజేశారు.అదేవిధంగా చిన్నారి తాతమ్మ వద్దిరాజు కమలమ్మ, తాతలు-నాయనమ్మలు వద్దిరాజు కిషన్ -శశిరేఖ, వద్దిరాజు దేవేందర్-ఇందిర, వద్దిరాజు మోహన్ -వాసవి, వద్దిరాజు వెంకటేశ్వర్లు-పద్మ, నాయనమ్మవద్దిరాజు ఉమా మహేశ్వరి, అమ్మమ్మ రేవతి పద్మ,తాతలు- అమ్మమ్మలు సంగిశెట్టి రాంమూర్తి-పద్మ, శీలం సత్యనారాయణ-లక్ష్మీ, బోరిగం సోమయ్య-స్వరూపారాణి, మేనత్తలు సునీత, డాక్టర్ గంగుల గంగాభవాని,దివ్య, అఖిలాండేశ్వరి-కైలాష్, మామలు డాక్టర్ జే.ఎన్.వెంకట్, బోరిగం విజయ్-మాధవి,పెద్ద నాన్న-పెద్దమ్మ వద్దిరాజు శ్రీనివాస్-శిల్ప,బాబాయ్-పిన్ని వద్దిరాజు నాగరాజు-డాక్టర్ అర్చిత,సమీప బంధువులు బర్మా చక్రపాణి,కొండా లక్ష్మణ్-శైలజ తదితరులు అక్షింతలు వేసి చిన్నారికి తమ ఆశీస్సులు అందజేశారు.



## పెన్షనర్ల మనోవేదనను ప్రభుత్వం గుర్తించాలి

### రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.దామోదర్ రెడ్డి



సికింద్రాబాద్, అక్టోబర్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి): పెన్షనర్ల సమస్యలను అన్నింటిని నెరవేరస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చి రెండు సంవత్సరాల గడుస్తుందని, పెన్షనర్ల మనోవేదనలను ప్రభుత్వం గుర్తించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి దామోదర్ రెడ్డి కోరారు. మీ మేరకు మంగళవారం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ దామోదర్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ఆసుపత్రి లో ఖర్చులు భరించలేక ఫెన్షనర్స్ వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫెన్షనర్స్ అతి ముఖ్యమైన సమస్యలలో నగదు రహిత సదుపాయం ఒకటి అని మంత్రివర్గ నిర్ణయం మేరకు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ తో పాటు పెండింగ్ లో ఉన్న డి ఏ, పి ఆర్ సి ఇచ్చి రిటైర్డ్ ఉద్యోగులను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఇంటర్ విద్యార్థినీ అదృశ్యం...



సికింద్రాబాద్, అక్టోబర్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి): ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థినీ ఆదృశ్యమైన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీసు స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిల ప్రకారం మాణికేశ్వరనగర్ కు చెందిన సయ్యద్ సమరా పెద్ద కుమార్తె సమీనా బేగం(16) ఇంటర్ చదువుతుంది. సరిగ్గా చదవడం లేదనీ తల్లి తన కూతురును ఈ నెల 18న మందలించిందనీ, దీంతో మనస్తాపం చెందిన సమీనా భేగం మరుసటి రోజు ఈ నెల 19న మధ్యాహ్నం ఇంట్లో నుంచి చెప్పాపెట్టకుండా వెళ్లిపోయిందనీ, తిరిగి రాకపోవడంతో ఆమె ఆచూకి కోసం బంధు మిత్రుల వద్ద ఎంత వెతికినా ఫలితం లేదనీ, దీంతో తల్లి ఓయూ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసిందనీ తెలిపారు. ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నానన్నారు.

## బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో దీపావళి పూజ వేడుకలు



హైదరాబాద్, అక్టోబర్ 21: దీపావళి సందర్భంగా, హైదరాబాద్, కాచిగూడ లోని బజరంగ్ సేన రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు నేతృత్వంలో సాంప్రదాయ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. శాంతి, అందరి శ్రేయస్సు కోసం దైవిక ఆశీస్సులను కోరుతూ ఈ వేడుకను భక్తి, ఉత్సాహంతో నిర్వహించారు. ఉమా బిరాదర్, కృష్ణవేణి, ప్రియ, ప్రభు, సునీల్ కె, రాజ్ కుమార్, శ్రీనివాస్ గుప్తా, నరేష్ మరియు ఇతరులు సహా బజరంగ్ సేన తెలంగాణ సభ్యులు, మద్దతుదారులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ ఆనందకరమైన దీపాల పండుగ సందర్భంగా పాల్గొనేవారు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ, ఐక్యత, పండుగ స్ఫూర్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా, శ్రీ ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు తెలంగాణ ప్రజలకు తన హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయం నిజమైన సారాన్ని ప్రతిబింబిస్తూ, ఐక్యత, సామరస్యం, సమాజ సేవ స్ఫూర్తితో పండుగను జరుపుకోవడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. సామూహిక పురోగతి, సామాజిక సామరస్యం మరియు రాష్ట్రం, దేశం యొక్క నిరంతర శ్రేయస్సు కోసం ప్రార్థనలతో కార్యక్రమం ముగిసింది.

## మొహమ్మద్ అలీముద్దీన్‌కు 'ఉత్తమ శిక్షణ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్' అవార్డు



హైదరాబాద్, అక్టోబర్ 21: బర్కత్ పుర లోని అవంతి విద్యాసంస్థల్లో శిక్షణ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ మొహమ్మద్ అలీమొద్దీన్ వివిధ బహుళజాతి కంపెనీలలో విద్యార్థులకు మార్గనిర్దేశం చేయడంలో చేస్తున్న అత్యుత్తమ కృషికి ప్రతిష్టాత్మకమైన 'ఉత్తమ శిక్షణ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ అవార్డుతో సత్కరించారు. హైదరాబాద్ లోని టీ-హబ్ లో ఐకాన్ నిర్వహించిన 'కోహెర్ట్ లీడర్ షిప్ కాన్ క్లేవ్ అవార్డుల ప్రధానోత్సవ వేడుకలో అలీముద్దీన్ కు ఈ అవార్డును ప్రధానం చేశారు. విద్యార్థులకు ఉపాధిని పెంపొందించడంలో ఆయన అంకితభావంతో చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డు లభించింది.



# ‘బాలెంల’లో ఘనంగా నరకాసుర దహనం

## దీపావళి వేడుకల్లో పాల్గొన్న రజనీకాంత్ సంగాని పటేల్

సూర్యాపేట, అక్టోబర్ 20: సూర్యాపేట జిల్లా ‘బాలెంల’ గ్రామంలో గత 35 ఏళ్లుగా కొనసాగుతున్న సాంప్రదాయ నరకాసుర దహనం వేడుకలు ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించబడ్డాయి. గ్రామ యువకులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మున్నూరు కాపు గ్లోబల్ అసోసియేషన్ కన్వీనర్,సంగానీ వెంచర్స్ ఎండీ రజనీకాంత్ పటేల్ సంగాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “రావణ దహనం అహంకారం, అన్యాయం పై సత్యం, న్యాయం సాధించిన విజయానికి సంకేతం” అని పేర్కొన్నారు. సమాజ ఐక్యత, సాంప్రదాయ విలువల పరిరక్షణలో యువత పాత్ర ముఖ్యమని ఆయన అన్నారు. గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపావళి సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు.





## బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఇజ్జరాతి

### బీసీలను ఏకతాటి పై తీసుకువస్తా.. రాజ్యాధికారం దిశగా కృషిచేస్తా



కాజీపేట, వాయిస్ టుడే: కాజీపేట పట్టణానికి చెందిన ఇజ్జరాతి నాగేశ్వరరావు(చిన్న) బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకమయ్యారు. ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ చేతులమీదుగా సోమవారం నాగేశ్వరావు నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ గత 5 సంవత్సరాల నుండి జిల్లాలో బీసీ కులాల ఐక్యత కోసం కృషిచేస్తున్న తనను గుర్తించి జిల్లా ఉపాధ్యక్షుడి పదవి ఇచ్చినందుకు బీసీ సంక్షేమ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ,బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్,బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా వైస్ చైర్మన్ బోనగాని యాదగిరి గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు జిల్లాలో బీసీ కులాలను చైతన్యం చేస్తూ బీసీలందరిని ఎక్కతాటి పైకి తీసుకొని వచ్చి బీసీ లకు రాజ్యాధికారం వచ్చే దిశగా విధంగా కృషిచేస్తానని నాగేశ్వర్ రావు తెలిపారు.

## ప్రజాదరణ కలిగిన నాయకుడు జంగా

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా అవకాశం ఇవ్వాలి



కాజీపేట, వాయిస్ టుడే: ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రజాదరణ కలిగిన నాయకుడు జంగా రాఘవరెడ్డి కి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త దేవర రమేష్ జాతీయ, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులను కోరుతూ ప్రకటన విడుదలచేశారు. జంగా రాఘవరెడ్డి గతంలో భారీ మెజార్టీతో ఉమ్మడి వరంగల్ జిల్లా డిసిసిబి చైర్మన్ గా గెలిచి డిసిసిబి బ్యాంకును లాభాల బాటలో నడిపించారని అన్నారు. 2016లో జరిగిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాజీపేటలో ముగ్గురు కార్పొరేటర్లను ఒంటి చేతితో గెలిపించారని తెలిపారు. 2018లో జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జంగా రాఘవరెడ్డిని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం కల్పించడంతో ఆనాటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పై 90 వేల పైచిలుకు ఓట్లను సాధించారని అన్నారు. దీంతో జంగా సత్తాను గ్రహించిన అధిష్టానం ఆయనకు జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమీంచింది. అనంతరం జరిగిన జనగామ మునిసిపాలిటీ ఎన్నికల్లో పదిమంది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ లను గెలిపించుకున్నారు. తిరిగి 2021లో జరిగిన గ్రేటర్ వరంగల్ మునిసిపాలిటీ ఎన్నికల్లో కాజీపేట నుండి ఇద్దరిని కార్పొరేటర్లుగా గెలిపించారని.. ఈ విధంగా పార్టీ ఇచ్చిన ప్రతీ పిలుపును గౌరవంగా స్వీకరించిన జంగా రాఘవరెడ్డికి హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తే పార్టీ ఇంకా బలపడుతుందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని దేవర రమేష్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నట్టు తెలియజేశారు.

## దీపావళి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించిన ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ: వెలుగుల పండుగ దీపావళి సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అంగరంగ వైభవంగా వేడుకలను జరుపుకున్నారు. బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయిని రాజేందర్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆనందోత్సాహాల మధ్య బాణసంచా కాల్చి, ప్రజలతో కలిసి పండుగ ఉత్సాహాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయానికి పెద్ద సంఖ్యలో హాజరైన కార్యకర్తలు, అభిమానులు, నగర ప్రజలకు ఎమ్మెల్యే దంపతులు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపుతూ సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు నిండాలని ఆశిస్తున్నట్లు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పండుగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ శాంతి, ఆనందంతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. పిల్లలు పెద్దల పర్యవేక్షణలోనే బాణసంచా కాల్చాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## రాజన్న ఆలయంలో శృంగేరి పీఠాధిపతి పూజలు



వాయిస్ టుడేబీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 20: రాజన్న సిరిసిల్ల జిల్లాలో ధర్మ విజయ యాత్రలో భాగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని జగద్గురు శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధు శేఖర భారతి మహాస్వామి సోమ వారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆలయంలోకి పూర్ణకుంభంతో అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. రాజ రాజేశ్వర స్వామికి పీఠాధిపతి అభిషేక పూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్వతి రాజ రాజేశ్వరీదేవికి పూజలు చేశారు. అలాగే ఆలయ ఆవరణలోని శ్రీ వీరభద్రేశ్వర, శ్రీ విఠలేశ్వర, శ్రీ నరసింహస్వామి, శ్రీ కాశీ విశ్వేశ్వర సహిత ఆంజనేయ స్వామివారికి జగద్గురు శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధు శేఖర భారతి మహాస్వామి పూజలు చేశారు. అద్దాల మండపంలో పాదుక పూజ నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులకు, భక్తులకు ఆశీర్వచనం గావించి, రాజన్నకు ప్రీతి పాత్రమైన కోడె మొక్కును చెల్లించారు. అనంతరం ఆలయ విస్తరణ పనులను పరిశీలించారు. అక్కడి నుంచి భీమేశ్వరాలయం సమీపంలోని శంకర మఠం ఆవరణలో హోమం నిర్వహించి, కలశ స్థాపన పూజలు స్వామివారు గావించారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఓపెన్ స్లాబ్ లో భక్తులకు ఆశీర్వచనం గావించారు. ధర్మ విజయ యాత్రలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్, ఎస్పీ మహేష్ బి గితే, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, ఆర్డీవో రాధాబాయి, ఆలయ ఈఓ రమాదేవి, తహసిల్దార్ విజయ్ ప్రకాశ్ రావు, పాల్గొన్నారు.



## ఎంపీ వద్దిరాజును ఆహ్వానించిన శ్రీకృష్ణదేవరాయ కాపు సేవాసమితి ప్రముఖులు

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను శ్రీకృష్ణదేవరాయ కాపు సేవాసమితి ప్రముఖులు ఎన్.నరేంద్ర బాబు,వై.మల్లికార్జున రావు,వై.ప్రవీణ్ కుమార్,నీ.నాగ మోహనరావులు మంగళవారం కలిసి తాము జరిపే వనభోజన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా కోరారు.కార్తీక మాసం సందర్భంగా బీహేచ్ఇఎల్ జూనియర్ కళాశాల మైదానంలో ఈనెల 26వతేదీన సేవాసమితి ఆధ్వర్యాన 59వ వనభోజన మహోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని ఎంపీ రవిచంద్రకు వారు వివరించారు.ఈ మహోత్సవానికి పటాన్ చెరు, శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గాలు,ఆ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న కాపులు,బలిజలు,మున్నూరు కాపులు,ఒంటరి,తెలగ, తూర్పు కాపులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని తెలిపారు.

## ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను నర్సంపేటకు చెందిన మున్నూరుకాపు ప్రముఖులు నాడెం శాంతికుమార్ సోమవారం ఉదయం కలిసి తన కూతురు పెళ్లికి రావలసిందిగా కోరుతూ ఆహ్వానించారు. శాంతికుమార్ – సునీతల కూతురు డాక్టర్ ప్రియాంక పటేల్ పెళ్లి హన్మకొండ వాస్తవ్యులు కోట సత్యనారాయణ–మాధవిల కుమారుడు మణి రాహూల్ తో నవంబర్ ఒకటవ తేదీ ఉదయం వరంగల్–నర్సంపేట రోడ్డులో గిర్నిబావి వద్ద ఉన్న జీఆర్బీ ఏసీ కన్వెన్షన్ హాలులో జరుగుతుంది.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్రను శాంతికుమార్ కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపి పెళ్లి పత్రికను అందజేశారు.

## ఎంపీ వద్దిరాజుకు సత్కారం



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను భారతీయ స్టేట్ బ్యాంక్ అదర్ బ్యాక్వర్డ్ క్లాసెస్ ఉద్యోగుల సంక్షేమ సంఘం (SBIOBC) ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి రాజు సోమవారం కలిసి దీపావళి పర్వదినం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు, మిఠాయిలు అందజేశారు.అలాగే,ఆయన వచ్చే నెల 2వతేదీన కాచిగూడలోని మ్యాడం అంజయ్య హాలులో (మున్నూరుకాపు మహాసభ భవన్)జరిగే తమ సంఘం సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా రావలసిందిగా ఎంపీ రవిచంద్రను ఆహ్వానించారు.



## ఎంపీ వద్దిరాజు నివాసంలో దీప కాంతులు

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం రాత్రి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు.దీపావళి పర్వదినం సందర్భంగా బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఎంపీ రవిచంద్ర నివాసం విద్యుత్ దీపాలతో వెలిగింది.ఎంపీ రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీ కుమారులు నిఖిల్ చంద్ర, నాగరాజు,కోడలు డాక్టర్ అర్చిత,మనవళ్లు,కూతురు డాక్టర్ గంగుల గంగాభవాని కుమారులు సనవ్,సౌరవ్,వద్దిరాజు సమర్థ్,మనుమరాలు వద్దిరాజు సహశ్రికలతో కలిసి కాకర వత్తులు, చిచ్చుబుడ్లు,విష్ణు చక్రాలు, టపాకాయలు కాల్చుతూ ఆనందోత్సవాల మధ్య వెలుగుల వేడుకను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.



## గుడి సందర్శించిన జిల్లా జడ్జ్

### ప్రత్యేక పూజలు నిర్వహించి సన్మానించిన ఆలయ చైర్మన్

మేడిపల్లి, (వాయిస్ టుడే న్యూస్) అక్టోబర్ 21 : మేడ్చల్ జిల్లా, మేడిపల్లి పిఎస్ పరిధిలోగల పర్వతాపూర్ లో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి గుడి నీ మంగళవారం రోజు ఉదయం మేడ్చల్ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ ఏం.అర్జున్ కుటుంబ సమేతంగా సందర్శించి దర్శించుకోవడం, ఆలయ చైర్మన్ జిల్లా జడ్జ్ ని సాధారణంగా స్వాగతించి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## ఉరి వేసుకొని వివాహిత ఆత్మహత్య

### కేసునమోదు చేసిన కాజీపేట పోలీసులు



కాజీపేట, వాయిస్ టుడే: భర్తతో గొడవపడి తల్లిగారి ఇంటికి వచ్చి ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం కాజీపేటలో జరిగింది. కాజీపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాజీపేట %ూ==% కాలనీకి చెందిన గడ్డమీది వెంకటయ్య తన కుమార్తె శృతి ని సుమారు 10 సంవత్సరాల క్రితం స్టేషన్ ఘనపుర్ కు చెందిన ఐలపాక సుమన్ కు ఇచ్చి వివాహం చేయగా వారికి ఇద్దరు సంతానం కలిగారు. వీరి సంసార జీవితంలో అప్పుడప్పుడు గొడవలు అవుతూ ఉండేవి.. అదే క్రమంలో సుమారు వారం క్రితం శృతి సుమన్ ల మధ్య జరిగిన గొడవ కారణంగా శృతి కాజీపేటలోని తన తల్లి ఇంటికి పిల్లలతో సహా వచ్చింది. సోమవారం ఇంటి లోపల ఎవరు లేని సమయంలో ఈ రోజు ఉదయం 8గంటల సమయంలో ఇంట్లో ఉరి వేసుకొని చనిపోయింది. చుట్టుపక్కల వారు వచ్చి చూడగా అప్పటికే శృతి విగతజీవిగా ఉండిపోగా శృతి ని కుటుంబసభ్యులు, చుట్టుపక్కల ప్రజలు కిందకు దింపి చూడగా శృతి అప్పటికే మృతిచెందిందని తెలిపారు. మృతురాలి బంధువు తండ్రి వెంకటయ్య దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసినట్లు కాజీపేట పోలీసులు తెలిపారు.



## రౌడీ షీటర్ ఎన్‌కౌంటర్‌పై చందుర్తి లో హర్షాతిరేకాలు

వాయిస్ టుడే, రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 20: రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలో, స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా లో విధి నిర్వహణలో ఉన్న పోలీస్ కానిస్టేబుల్‌ను కత్తితో పొడిచి హత్య చేసిన రౌడీ షీటర్ రియాజ్ ను పోలీసులు ఎన్‌కౌంటర్ చేసి హతమార్చడం పై చందుర్తి మండలం లో హర్షం వ్యక్తమైంది. ముఖ్యంగా చందుర్తిలోని స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు ఈ చర్యను స్వాగతిస్తూ సంబరాలు చేసుకున్నారు. ?స్థానిక ప్రధాన బస్టాండ్ కూడలి వద్ద క్లబ్ సభ్యులు, పట్టణ యువత పెద్ద ఎత్తున గుమిగూడారు. రియాజ్ ఎన్‌కౌంటర్ వార్త తెలియగానే, వారు టపాసులు పేల్చి తమ సంతోషాన్ని, పోలీసులకు మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఇలాంటి 'చీడ పురుగుల'ను ఏరి పారేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, "పోలీస్ విధి నిర్వహణలో ఉండగా అమానుషంగా హత్యకు పాల్పడిన దుండగుడిపై ప్రభుత్వం, పోలీసులు తీసుకున్న కఠిన చర్య చాలా సంతృప్తికరంగా ఉంది. శాంతి భద్రతలకు ఆటంకం కలిగించే వ్యక్తులపై ఇకపై మరింత కఠిన చర్యలు, పటిష్టమైన చట్టాలు అమలు చేయాలని" కోరారు. పోలీసుల చర్యతో తమ ప్రాంతంలో రౌడీయిజానికి, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారికి గట్టి హెచ్చరిక పంపినట్లైందని యువత పేర్కొంది. ?ఈ హర్షం వ్యక్తం చేసిన కార్యక్రమంలో పలువురు స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు, యువకులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలు,పోలీస్ అధికారులు సిబ్బందికి దీపావళి పండుగ శుభాకాంక్షలు: ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 20: ఈ దీపావళి పండుగ ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఈ సందర్భంగా ఎస్పీ మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. టపాసులు కాల్చే సమయంలో తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. దీపావళి పండుగను వెలుగుల కాంతుల మధ్య ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి అనందంగా గడపాలని కోరారు.

## వేధుళ వాగుపై బ్రిడ్జి మరమ్మతులు వెంటనే చేపట్టాలి



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 20: వాహనదారులకు సీతంపేట సుజాతనగర్ ప్రజలకు ప్రమాదకరంగా మారిన సీతంపేట సుజాతనగర్ పంచాయతీల మధ్యవెదుళ్ళ వాగుపై బ్రిడ్జి మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని కోరుతూ సీతంపేట సుజాతనగర్ ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి ఆందోళన చేశారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ మాట్లాడుతూ 2016లో నాటి ప్రభుత్వం ఎదురు వాగుపై బ్రిడ్జి హై లెవెల్ బ్రిడ్జి ఏర్పాటు చేసిందని యొక్క బ్రిడ్జి తో పాటు అప్రోచ్ రోడ్డు నాసిరకంగా ఆర్ అండ్ బి అధికారులు గ్రామ్ పంచాయతీరాజ్ అధికారులు నాశనంగా నిర్మించాలని దీనివల్ల గుంతల మయంగా మారి పెద్ద గొయ్యి ఏర్పడి ప్రమాదాలు జరుగుతాయని ఇట్టి విషయమై ఆర్ అండ్ బి పంచాయతి అధికారులకు విన్నవించినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పనులు మరమ్మత్తులు చేపట్టకపోతే సీతంపేట సుజాతనగర్ ప్రజలను సమీకరించి మరమ్మత్తులు చేపట్టే వరకు పోరాటం కొనసాగిస్తామని వారు ఈసందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దసురు నాయక్ సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బచ్చలకూర శ్రీనివాస్ గండమాల భాస్కరరావు భూక్య శంకర్ మాజీ ఎంపీటీసీ హీరోలాల్ ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు రాజేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్ నాయక్ నంద తదితరులు మంచాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం కేటాయించిన 13.25 కోట్ల అభివృద్ధి పనులు జరగలేదు

### కోట్లాది రూపాయల ప్రజాధనం వృధా పట్టించుకోని కాంట్రాక్టర్

### స్థానిక నాయకులు



రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే) అక్టోబర్ 20: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కొత్త చెరువు మినీ ట్యాంక్ బండ్ రూపంలో అభివృద్ధి చేయబడింది. ఇది 72 ఎకరాల చుట్టంపటికీ, 1.8 కిమీ బండ్ నిర్మాణంతో, రూ.13.25 కోట్ల వ్యయంతో జరిగింది. ఈ మినీ ట్యాంక్ బండ్ ప్రాంతంలో నాలుగు ఎకరాల పార్కు, వాకింగ్, జాగింగ్ ట్రాక్స్, బోటింగ్ సదుపాయాలు, యోగా, సీతాకోకచిలుక తోట, ట్రైన్ ప్లాట్‌ఫామ్, జిప్ లైన్, మరియు పిల్లల కోసం ఆటానుకూల మార్గాలు ఉన్నాయి. అయితే, ప్రస్తుతం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల బండ్ శిథిలావస్థకు చేరడంతో పాటు చెరువు వైపు అడవి లా మారింది. పందులు, పాములు నిలయం గా మారిన పరిస్థితులు. ఈ కారణంగా మున్సిపల్ కమిషనర్ స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రయత్నాలు కావాల్సి ఉంది. మినీ ట్యాంక్ బండ్ పరిసరాల్లో చెత్త కూడా తీవ్రంగా సమస్యగా మారి వాతావరణాన్ని దుష్ప్రభావితం చేస్తోంది. త ద్వారా, ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన ఆహ్లాదకరమైన వాతావరణం కోసం సంరక్షణ చర్యలు అవసరం అవతాయి. ఉదయం స్థానికులు వాకింగ్ వెళ్దామంటే ట్యాంక్ బండి పై కోతులతో ఇబ్బందులు, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ శాఖ , పురపాలక సంఘ కమిషనర్, స్పందించి కొత్తచెరువు మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానికులు కోరుతున్నారు.

## ఫిజియోథెరపీ సేవలాంటిదే...

### – మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



వైద్య చికిత్స విధానంలో ఫిజియోథెరపీ అనేది ఒక గొప్ప సేవలాంటిదేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రామగిరి మండలం నాగేపల్లి (బేగంపేట ఎక్స్‌రోడ్) లో బాణాల అరుణ్ ఏర్పాటు చేసిన అంజనీ ఫిజియోథెరపీ సెంటర్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అందించే సేవలను అడిగి తెలుసుకుని నిర్వాహకుడిని అభినందించారు. వివిధ రోగాలను నయం చేయడానికి వైద్యుడి సేవలు ఎలా పొందుతామో అదే రీతిలో పక్షపాతం, ప్రమాదాల్లో అంగవైకల్యం పొందిన వారికి ఫిజియోథెరపీ సేవలు ఎంతోగానో ఉపయోగపడుతాయన్నారు. అంగవైకల్యం ఉన్నవారికి నిత్యం తమ వంతుగా వైద్యచికిత్స సేవలు అందించి వారిని సాదారణ వ్యక్తిలా మార్చడంతో ఫిజియోథెరపిస్ట్ ఎంతగానో కృషి చేస్తారని కొనియాడారు.

## కార్పెంటర్ అసోసియేషన్ నూతకమిటీ ఎన్నిక



తొర్రూరు, అక్టోబర్ 21 వాయిస్ టుడే : విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కార్పెంటర్ అసోసియేషన్ నూతన మండల కమిటీ కార్పెంటర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు తంగళ్ళపెళ్ళి పూర్ణాచారి మరియు గౌరవ అధ్యక్షులు అలుగోజు చంద్రశేఖరా చారిగారి ఆధ్వర్యంలో కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా అబ్బనపురి పూర్ణాచారి, కార్యదర్శిగా కల్లూరి సతీష్, కోశాధికారిగా రాపాక సోమేశ్వర్ చారి, ఉపాధ్యక్షులుగా కట్టోజు విక్రమాచారి, మునిగంటి వినయ్ కుమార్, సహాయ కార్యదర్శిగా కందుకూరి భాస్కరాచారి, మల్లోజు వరప్రసాద్, ప్రచార కార్యదర్శిగా మునిగంటి నాగరాజు ఎన్నుకోవడం జరిగింది. నేటి నుంచి కమిటీ పూర్తి బాధ్యతలు స్వీకరించడం జరిగింది. గౌరవ సలహాదారులు గా సల్వోజు దేవేంద్ర చారి, అబ్బనపురి సోమలింగాచారి, కాసోజుశ్రీనివాస చారి, పపోజు వెంకటాచారి, లను గౌరవసభ్యులుగా ఎన్నుకున్నారు.

## డివిజన్ వ్యాప్తంగా ఘనంగా దీపావళి సంబరాలు



తొర్రూరు, అక్టోబర్ 21 వాయిస్ టుడే : తొర్రూరు డివిజన్ కేంద్రంతో సహా డివిజన్ పరిధిలోని అన్ని మండలాలు, గ్రామాల్లో ప్రజలు సోమ, మంగళవారాల్లో దీపావళి పండుగ వేడుకలు సాంప్రదాయబద్ధంగా, ఘనంగా అత్యంత ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం తెల్లవారుజామున ఆడపడుచులు తమ సోదరులకు ప్రత్యేకంగా దీపావళి మంగళహారతులు ఇచ్చి తమ సోదరులను ఆశీర్వదించారు. ప్రతి ఇంట్లో , వ్యాపార సంస్థల్లో దీపావళి పర్వదినాన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటిల్లిపాది ఒక్కచోట చేరి ఉత్సాహంగా టపాసులు పేల్చారు. దివ్వెల వెలుగుల్లో లోగిళ్లు మెరిశాయి. దీపకాంతుల వెలుగుల్లో తొర్రూరు పట్టణం, గ్రామాలు కళకళలాడాయి. పండుగను పురష్కరించుకొని మహిళలు తమ తమ ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులు వేశారు. వ్యాపార, వాణిజ్య సంస్థల సముదాయాల్లో భక్తిశ్రద్ధలతో లక్ష్మీ పూజలు నిర్వహిం చారు. దీపావళిని పురస్కరించుకొని మండలవాసులు ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

## రిటైర్డ్ పోలీసు అధికారులను సన్మానించిన సిఐ

### వారి యోక్షేమాలు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి



కాజీపేట, వాయిస్ టుడే: దీపావళి పండగ దినాన్ని పురస్కరించుకొని పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం వివిధ హోదాల్లో పనిచేసి పదవీ విరమణ అయినటువంటి అధికారులను కాజిపేట్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి మరియు ఎస్ఐ లు మంగళవారం వారి గృహాలకు స్వయంగా వెళ్లి సన్మానిస్తూ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ వారి యోగక్షేమాలను తెలుసుకోని వారి ఆరోగ్యం మరియు ఆర్థిక స్థితిగతుల గురించి కుటుంబ సభ్యులను అడిగి ఆరా తీశారు. ప్రస్తుతం సర్వీస్ లో ఉన్న పోలీస్ అధికారులు రిటైర్ అయినటువంటి పోలీస్ అధికారుల యోక్షేమాలను ఎల్లవేళల ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సహచర అధికారులకు ఇన్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపట్టాలు ఇవ్వాలి

### సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గునిగంటి రాజన్న



తొర్రూరు, అక్టోబర్ 21 వాయిస్ టుడే : గత ఆరునెలలుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గోపాలగిరి రోడ్డులో నిర్మించిన ఇల్లు లేని నిరుపేదలకు పంపిణీ చేయాలని చేస్తున్న పోరాటం ప్రజా ప్రతినిధులకు అధికారులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పది రోజులుగా ఇల్లు లేని నిరుపేదలు డబుల్ బెడ్ రూమ్లలో ఉంటున్నా కూడా స్థానిక ఎమ్మెల్యే అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉండటం ఎంతవరకు సమంజసం అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న విమర్శించారు. మంగళవారం డబుల్ బెడ్ రూమ్ ల వద్ద సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకూబ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజన్న మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయకుండా రెండు సంవత్సరాలు కాలయాపన చేసిందని ఆ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకు వస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇండ్లను పంపిణీ చేయకుండా కాలయాపన చేయడం సరికాదని అన్నారు. ఆ ప్రభుత్వం చేసిన పని ప్రస్తుత ప్రభుత్వం చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయి నాలుగు సంవత్సరాలు అవుతుందని కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని గత ప్రభుత్వమే నిరంకుశ ప్రభుత్వమని గద్దె దించితే ప్రస్తుత ప్రభుత్వం కూడా వాళ్లకన్నా మేమేం తీసిపోలేదని దొందు దొందే అన్న రీతిలో ప్రస్తుత ప్రభుత్వ తీరు ఉందని అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ సంబంధిత రెవెన్యూ అధికారులు స్పందించి ఇల్లు లేని నిరుపేదలు గృహప్రవేశాలు చేసుకొని ఇండ్లలో ఉంటున్న వారికి వెంటనే పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. లేనియెడల శాంతియుతంగా చేస్తున్న పోరాటాన్ని అన్ని ప్రజా సంఘాలను కుల సంఘాలను ఐక్యం చేసి ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కమిటీ సభ్యులు మర్క సాంబయ్య డొనుక దర్గయ్య, పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, నాయకులు తిమ్మిడి రవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎండి అమీర్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధన కమిటీ శోభ, వరలక్ష్మి, శమీన, అమీన, అరుణ, భవాని, శ్రీలత, ధర్మన్న, అఖిల్, రేణుక, నాగమణి, మంజుల, రాధ, వసంత, కరుణ, ప్రజా గాయకుడు గిద్దె రామ నరసయ్య, ఇల్లు లేని నిరుపేద లబ్ధిదారులు వినీత, మల్లయ్య, సాయిలు, సతీష్, రెడ్డబోయిన నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయంగా ఎదుర్కోలేక దిగజారుడు మాటలు..

### గ్రేటర్ వరంగల్ నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వస్కుల శ్రీనివాస్



కాజీపేట, వాయిస్ టుడే: అనునిత్యం ప్రజలతో మమేకమౌతు ప్రజల కోసం ఆలోచించె నాయకుడు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు తనయుడు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కే.ఆర్ దిలీప్ కుమార్ పట్ల గులాబీ మీడియా, మరికొందరు గిట్టని వారు తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారని గ్రేటర్ వరంగల్ నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వస్కుల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటన విడుదలచేశారు. ఎమ్మెల్యే నాగరాజు ఇటు కాంగ్రెస్ పార్టీలో, అటు ప్రజలలో సంపాదించుకున్న ఆదరణ చూసి నోచుకోలేక తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నవారు ఖబడ్దార్ అని హెచ్చరించారు. ఎమ్మెల్యే ను ఎదుర్కొలేక వారి కుమారుడిని తప్పుడు వార్తలు ప్రచారంలోకి లాగుతున్నారు అని విమర్శించారు. మా నాయకుడు ఎమెల్యే కే.ఆర్ నాగరాజు మరియు వారి కుమారుడిపైన తప్పుడు వార్తలు ప్రచారం చేసిన వారిపైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ కోరారు.



## కరీంనగర్ జిల్లాలో జాగృతి జనం బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

కరీంనగర్.అక్టోబర్ 21(వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లాలో జాగృతి అధ్యక్షురాలు చెపట్టబోయే జాగృతి జనం బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాగృతి జనం బాట కార్యక్రమ ఇంచార్జ్ మరియు జాగృతి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఎల్ రూప్ సింగ్ పిలుపునిచ్చారు.కరీంనగర్ జిల్లా ఉద్యమాలకు ఖిల్లా అని అటువంటి కరీంనగర్ జిల్లాలో కవితమ్మ చేపట్టే జాగృతి జనం బాట కార్యక్రమంలో ప్రతి జాగృతి కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని భవిష్యత్తులో జాగృతి బలోపేతం కోసం కవిత కరీంనగర్ జిల్లాలో రెండు రోజులపాటు కరీంనగర్ జిల్లాలో పర్యటించి ఇక్కడి మేధావులతో, కవులు కళాకారులతో,వ్యాపార వర్గాలతో,కుల సంఘాల నాయకులతో,ఉద్యోగాలు, నిరుద్యోగులతో సమావేశమై వారి సలహాలు,సూచనల మేరకు తెలంగాణ జాగృతిని ఈ రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా మార్చబోతుందని వారు అన్నారు.కవిత కరీంనగర్ జిల్లాకు వచ్చినప్పుడు ఇక్కడి సమస్యలను తెలుసు కోవడంతో పాటు కరీంనగర్ జిల్లాలో ఉన్న పరిస్థితులను కూడ అవగాహన చేసుకుని భవిష్యత్తులో కరీంనగర్ జిల్లా సమగ్ర అభివృద్ధికి వారి పర్యటన దహొదపడుతుందని వారు అన్నారు. రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమితులై మొదటిసారి కరీంనగర్ జిల్లా విచ్చేసిన రూప్ సింగ్ జిల్లా జాగృతి పక్షాన సన్మానం చేశారు.సమావేశానికి జిల్లా జాగృతి అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ అధ్యక్షత వహించగా మహిళా విభాగం కన్వీనర్ అంకం శివరాణి,ఆరోగ్య విభాగం కన్వీనర్ మేకల తిరుపతి,స్టూడెంట్ వింగ్ కన్వీనర్ ఎంఎ రజీ,జాగృతి జిల్లా నాయకులు శ్రీరాముల రమేష్, రంగరవేణి లక్ష్మణ్,పొద్దిల్ల సదసందం, తోగోటి తిరుపతి,సురేందర్ రెడ్డి, దయ్యాల ఓంప్రసాద్, సంగీతారెడ్డి, అపర్ణ,హుస్సేన్,గాలిపెల్లి రత్నాకర, పూసల పవన్ పాల్గొన్నారు.

## కొత్తపల్లి కబ్రిస్తాన్‌కు ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టండి



కరీంనగర్,అక్టోబర్ 21(వాయిస్ టుడే): కొత్తపల్లి గ్రామంలోని ముస్లిం కబ్రిస్తాన్‌కు ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయవలసిందిగా కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మహమ్మద్ అజీమ్ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా అజీమ్ మాట్లాడుతూ "ప్రస్తుతం కబ్రిస్తాన్ చుట్టూ గోడ లేకపోవడంతో అది అసురక్షితంగా మారింది.పశువులు, చెత్త పడేయడం వంటి సమస్యలు ముస్లిం కమ్యూనిటీకి తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నాయి.ఈ సమస్యకు పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము అన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ వినతిపత్రం స్వీకరించి,ఈ విషయాన్ని సమీక్షించి సానుకూలంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు,యువజన నాయకులు మరియు ముస్లిం కమ్యూనిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులకు దుస్తుల పంపిణీ




కరీంనగర్,అక్టోబర్ 21(వాయిస్ టుడే): పట్టణంలోని 27వ డివిజన్లో కాంగ్రెస్ నాయకుడు అనంతుల రమేష్ దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనంతుల రమేష్ మాట్లాడుతూ నగర పరిశుభ్రతలో మున్సిపల్ కార్మికుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.ఎండనక వానకా పగలనక రాత్రనక కరీంనగర్ పరిశుభ్రత కోసం నిరంతరం పాటుపడుతున్న మున్సిపల్ కార్మికుల సేవలు వెలకట్టలేనివన్నారు.ప్రజలు స్వచ్ఛమైన పరిశుభ్రమైన వాతావరణంలో జీవించేలా పారిశుధ్య కార్మికులు నిరంతరం తోడ్పాటు అందిస్తున్నారని తెలిపారు.ప్రజలంతా వారికి సహకరించాలని చేయూతను అందించాలని రమేష్ సూచించారు. దీపావళి పర్వదినం సందర్భంగా తన వంతు కృషిగా మున్సిపల్ కార్మికులకు బట్టలు అందజేశానని తెలిపారు.

# పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులు



సి పి పెద్దపల్లి జిల్లా: అక్టోబర్.21 (వాయిస్ టుడే) గోదావరిఖని:రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ మాట్లాడుతూ.... అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 191 మంది పోలీస్ అమరవీరుల పేర్లను అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న రామగుండం పోలీస్ కమిషనర్ తో పాటు మంచిర్యాల జిల్లాల కలెక్టర్ కుమార్ దీపక్ పెద్దపల్లి డిసిపి కరుణాకర్, ఆర్ జి వన్ జి ఎం లలిత్ కుమార్, ఏన్టీపీసీ , ఆర్.ఎఫ్ సి.ఎల్ అధికారులు ఏ.సి.పిలు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్.ఐలు ఎస్ ఐ లు, ఆర్ ఎస్ ఐ లు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్చాలు వుంచి నివాళులు అర్పించిన పిదప, ఆర్.ఐ మల్లేశం సారధ్యంలో సాయుధ పోలీసులు శోక్ శ్రస్త్ చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీసులు మహనుభావులని, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కొరకు పాటుపడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నితీ, నీజాయితీతో పనిచేయాల్సి వుంటుందని పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై వుందని, వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో అమరవీరుల కుటుంబ సభ్యులకు అందించారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ పోలీస్ అండగా ఉంటుందని ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చినట్లైతే సంబంధించిన ప్రభుత్వ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఎవో శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇన్స్పెక్టర్లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్లు ఎస్సైలు ఆర్ఐలు ఆర్ఎస్ఐలు సిపిఓ సిబ్బంది స్పెషల్ పార్టీ ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ హెచ్ ఓ సుమన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 21: ఆదివాసి సంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ డిమాండ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ టౌన్ ఎస్ హెచ్ ఓ సుమన్ ను వెంటనే పోలీస్ శాఖ సస్పెండ్ చేయాలని ఆదివాసి సంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా వారు పేర్కొంటూ 18వ తారీఖున పాల్వంచ పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేయటానికి ఆ గ్రామంలో ఒక వికలాంగుల కాలనీ గ్రామంలో జరిగిన సంఘటనపై ఫిర్యాదు చేయటానికి వెళ్ళినటువంటి గ్రామ పెద్దలను,యువకులను మహిళలను దుర్భాషలాడుతూ కోయ కులం యాడ ఉన్నది,కులం అనే పేరు చెబితే అందర్నీ బొక్కలు ఏస్తా అంటూ దుర్భాషలాడుతూ అకారణంగా కొడిమి వీరస్వామి,సోడి వంశీ అనే యువకులను ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గం. వరకు స్టేషన్ల నిర్బంధించి థర్డ్ డిగ్రీ ఉపయోగించి వారిపై విచక్షణారహితంగా కొట్టడం జరిగింది. వారు యువకులు ప్రస్తుతం పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రి పాలై లేవలేని పరిస్థితిలో చికిత్స పొందుతున్నారు. దీనిపై ఆదివాసి సంఘాల జేఏసీ నేడు ఆసుపత్రిలో ఉన్నటువంటి బాధితులను పరామర్శించి వారిని ఓదార్చారు. ఈ సందర్భంగా అక్కడే హాస్పిటల్ పరిసర ప్రాంతాల జరిగిన విలేకరుల సమావేశంలో ఆదివాసి సంఘాల జేఏసీ రాష్ట్ర నేతలు వాసం రామకృష్ణ దొర, పాయం సత్యనారాయణ, ఎలకం రామకృష్ణ, పడిగ ప్రశాంత్ వెంటనే ఎస్హెచ్ఓ ను సస్పెండ్ చేయాలని జిల్లా ఎస్పీ ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దశల వారి ఆందోళన భాగంగా పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చేస్తామని స్పష్టం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామస్తులు సోయం శ్రీను, సోయం వీరస్వామి, పడ్డం లక్ష్మణ్,పోడియం వీరభద్రం సపక సంపత్, సోడ్ చెంచమ్మ, సోయం వెంకటేశ్వర్లు, పెద్ద వెంకటేశ్వర్లు, పోడియం కృష్ణ, గోగ్గల అరవిందు, కోడెం బాబు,హరి తదితరులు పాల్గొన్నారు.



## పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

### బెల్లంపల్లి ఏసిపి రవికుమార్

మందమర్రి అక్టోబర్ 21 (వాయిస్ టుడే): విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం మందమర్రి పోలీస్ స్టేషన్ ఆవరణలోని అమరవీరుల స్తూపం వద్ద పూలమాలలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సాయుధ పోలీసులు" శోక్ శ్రస్త్" నిర్వహించి మరణించిన పోలీసు అమరవీరులకు నివాళులర్పించారు. అధికారులు, పోలీసు సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఏసిపి రవికుమార్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని వారి త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అమరవీరులు అందించిన స్ఫూర్తితోనే ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతిభద్రతల పరిరక్షణకు ముందుకు సాగుతున్నమని పేర్కొన్నారు. దేశ సరిహద్దుల్లో ప్రజలు "అక్సాయ్ చిన్" ప్రాంతంలో పహారాకాస్తున్న10 సిఆర్పిఎఫ్ జవాన్ లను 1959 అక్టోబర్ 21న చైనా సైనికులు హతమార్చారని వారి త్యాగాలను స్మరిస్తూ అదే రోజున పోలీసు అమరవీరుల దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. విధి నిర్వహణలో ఎన్నో జటిలమైన సవాళ్లు ఎదురవుతున్నా వాటిని అధిగమిస్తూ ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, బెల్లంపల్లి రూరల్ సిఐ హనుక్, బెల్లంపల్లి టౌన్ సిఐ శ్రీనివాస్, తాండూరు సిఐ దేవయ్య, సబ్ డివిజన్ ఎస్సైలు, మందమర్రి సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాపై విస్తృత ప్రచారం కల్పించండి

**ఎక్కువ మంది నిరుద్యోగ యువత జాబ్ మేళాకు హాజరై సద్వినియోగం చేసుకునేలా ఫ్లెక్సీ బ్యానర్లు, హోర్డింగులు, గోడపత్రికలు ఏర్పాటు చేయండి.**

**మెగా జాబ్ మేళా ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఒక గొప్ప అవకాశం**

**– జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



సూర్యాపేట ,అక్టోబర్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి): అక్టోబర్ 25న హుజూర్నగర్ లో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా పై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన మెగా జాబ్ మేళా నిర్వహణపై అదనపు కలెక్టర్ కె. సీతారామారావు తో కలిసి సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి,కోదాడ ఎం ఎల్ ఏ ఉత్తమ్ పద్మావతి లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ నెల 25 న హుజూర్నగర్ లోని పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ ( సబ్ రిజిస్టర్ కార్యాలయం వెనక) లో ఉదయం 8 గంటలనుండి జాబ్ మేళా ను నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు.ఈ జాబ్ మేళాకు రాష్ట్రంలోని 150 పెద్ద, పెద్ద కంపెనీలు రానున్నాయని, 5000 వరకు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయని ఆయన వెల్లడించారు.

ఈ జాబ్ మేళాకు ఎస్ఎస్ సి,ఇంటర్,డిగ్రీ,పి జి,ఐటి ఐ,డిప్లొమా,ఎం బి ఏ,బి టెక్,ఫార్మసీ,తదితర కోర్సులలో ఉత్తీర్ణత కలిగిన, 18 నుండి 40 సంవత్సరాల మధ్య వయసున్న నిరుద్యోగ యువత అర్హులని వివరించారు. అందువల్ల ఈ జాబ్ మేళాలను జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకునే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ఇందుకుగాను ఫ్లెక్సీలు, బ్యానర్లు, హోర్డింగులు, కరపత్రాలను పెద్ద ఎత్తున ముద్రించాలని , అన్ని పట్టణాలలో జన సమ్మర్ధం ఎక్కువగా ఉండే ప్రదేశాలలో ఫ్లెక్సీ బ్యానర్లు, హోర్డింగులు ఏర్పాటు చేయాలని, గోడపత్రికలను బస్సులు కళాశాలల వద్ద అతికించాలని చెప్పారు.

జాబ్ మేళాకు వచ్చే నిరుద్యోగ యువతకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, జాబ్ మేళా నిర్వహించనున్న పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ పక్కనే ఉన్న స్వర్ణ వేదిక ఫంక్షన్ హాలులో ఉదయం అల్పాహారం మొదలుకొని, మధ్యాహ్న భోజనము, అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని చెప్పారు .

నిరుద్యోగ యువత జాబ్ మేళాకు వచ్చి ఉద్యోగాలు పొందే విధంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, జాబ్ మేళా హాజరయ్యే వారు 5 సెట్ల రెజ్యూమ్ తో పాటు , ఇటీవలి కాలంలో తీసుకున్న రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్ తో సహా హాజరుకావాలని కోరారు. నిరుద్యోగ యువత ఉన్న చోటు నుండే క్యూ ఆర్ కోడ్ ద్వారా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని స్పష్టం చేశారు.

జాబ్ మేళా నిర్వహణపై ఈ నెల 22 న రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఉదయం 11 గంటలకు సూర్యాపేటలో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కళాశాలల ప్రిన్సిపాల్ లు, తదితరులతో సమావేశం నిర్వహించనున్నారని,, అందువల్ల ఈ సమావేశానికి ప్రిన్సిపల్స్ అందరూ హాజరుకావాలని, సూర్యపేట తో పాటు, నల్గొండ ,యాదాద్రి భువనగిరి జిల్లాల ఇంటర్మీడియట్ విద్యాధికారులతో సమన్వయం చేసుకొని అందరు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు జాబ్ మేళా నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ,ప్రత్యేకించి వారి పరిధిలోని అన్ని కూడళ్ళు, బస్టాండ్లు ,జన సమర్థం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో ఫ్లెక్సీలు, హోర్డింగ్ లు ఏర్పాటు చేయించాలన్నారు. అన్ని బస్సులకు పోస్టర్లు అతికించేలా చూడాలని, ఆర్టీసీని రీజినల్ మేనేజర్ ను ఆదేశించారు. అదనపు కలెక్టర్ కె. సీతారామారావు ,ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, డిఆర్డిఓ, జిల్లా పరిశ్రమల మేనేజర్, జిల్లా ఇంటర్ వైద్యాధికారి,జిల్లా విద్యాశాఖ అధికారి,జిల్లా ఉపాధి కల్పనాధికారి, ఆర్ టి సి ఆర్ ఎం, తదితరులు, హాజరయ్యారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువనివి : ఎస్పీ జానకి



వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా అక్టోబర్ 21 : మహబూబ్‌నగర్‌లో ఘనంగా నిర్వహణ – జిల్లా పోలీస్ కార్యాలయ కవాతు మైదానంలో స్మృతి పరేడ్, ర్యాలీ, నివాళులు పోలీసు అమరవీరుల స్మారక దినాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పోలీస్ ప్రధాన కార్యాలయం సమీపంలోని కవాతు మైదానంలో ఘనంగా స్మృతి పరేడ్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోగులాంబ జోన్ 7 డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిఐజి) ఎల్.ఎస్. చౌహాన్, హాజరయ్యారు. జిల్లా ఎస్.పి డి. జానకి, ఆధ్వర్యంలో ఈ ఘనంగా నిర్వహించారు. దేశంలో గత సంవత్సరం కాలంలో విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన 191 మంది పోలీసు అమరవీరుల పేర్లను జిల్లా ఎస్పీ డి.జానకి, చదివి వినిపించారు అనంతరం స్మృతి పరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ఈ రోజు మనం దేశానికి సేవ చేస్తూ ప్రాణత్యాగం చేసిన నిజమైన వీరులను స్మరించుకుంటున్నాం. వారి త్యాగం ఎప్పటికీ మరచిపోలేనిది. వారి కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుంది” అని అన్నారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఐజి ఎల్.ఎస్. చౌహాన్ మాట్లాడుతూ, “పోలీసు శాఖలో సేవ చేస్తూ ప్రాణాలు కోల్పోయిన అమరవీరులు దేశానికి అందించిన అత్యున్నత సేవలకు చిహ్నం. వారి త్యాగం వల్లనే సమాజం శాంతియుతంగా సాగుతోంది. ఈ రోజే కాదు, ప్రతిదినం వారి సేవలను గుర్తుచేసుకుంటూ మనం మరింత నిబద్ధతతో విధులు నిర్వహించాలి” అని ఆయన పేర్కొన్నారు . పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వారి గౌరవార్థం ప్రత్యేక సమావేశం నిర్వహించి, వారిని కలిసిన డిఐజి , ఎస్పీ వారికి ధైర్యం చెప్పారు.

తదుపరి భాగంగా, పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఘనమైన ర్యాలీ నిర్వహించబడింది. డిఐజి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ నుండి ఓల్డ్ బస్టాండ్ క్లాక్ టవర్ చౌరస్తా, రామ్ మందిర్ చౌరస్తా, గ్రంథాలయం మీదుగా పరదేశి నాయుడు సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది. పరదేశి నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడ రెండు నిమిషాలు మౌనం పాటించి అమరవీరులను స్మరించారు.

ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, ఎ.ఆర్. అదనపు ఎస్పీ సురేష్ కుమార్, జైల్ సూపరింటెండెంట్ వెంకటేశం, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, రమణా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనిత, ఎ.ఓ. రుక్మిణి భాయి, జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఇన్‌స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్లు సీనియర్ సిటిజన్ ఫోరమ్ సభ్యులు, వివిధ విద్యాసంస్థల విద్యార్థులు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణ అభివృద్ధికి పునాది వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**నెహ్రూ, ఇందిరా గాంధీల ప్రేరణతో నిర్మితమైన ప్రధాన ప్రాజెక్టులు**

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా అక్టోబర్-21 వాయిస్ టుడే: కాంగ్రెస్ పార్టీ హయాంలోనే తెలంగాణ సస్యశ్యామలం అయిందని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని ఎస్సారెస్పీ క్యాంప్ ఆఫీస్ చుట్టూ ఇరవై తొమ్మిది లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన ప్రహరి గోడ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎస్సారెస్పీ ప్రాజెక్టును ప్రధాని నెహ్రూ చొరవతో నిర్మించిన అనంతరం ప్రధాని ఇందిరాగాంధీ పంతొమ్మిది వందల ఎనభై ఒకటి సంవత్సరంలోప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే, ఎస్సారెస్పీ, కాకతీయ మెయిన్ , ఉపకాల్వల నిర్మాణం తో గ్రామీణ ప్రాంతాలు బీడు భూముల నుండి సాగుకు నోచుకొని సస్యశ్యామలం అయ్యాయని ఆయన గుర్తు చేశారు. లోయర్ మానేరు డ్యాం నిర్మాణం సైతం కాంగ్రెస్ పార్టీ హయాంలోనే జరిగిందన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. రెండు లక్షల రుణమాఫీ, కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు, సాగునీటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు వంటి ఎన్నో సంక్షేమ పథకాలు చేపడుతూ అనుక్షణం రైతుల వెన్నంటి ఉంటున్నామని చెప్పారు. త్వరలోనే సుల్తానాబాద్ లోని ఎస్సారెస్పీ క్యాంప్ ఆఫీసులకు నూతన భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తామని చెప్పారు. సుల్తానాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, దన్నయక దామోదర్ రావు, గాజుల రాజమల్లు, కల్లేపల్లి జానీ, పడాల అజయ్ గౌడ్, పన్నాల రాములు, కుమార్ కిషోర్, దున్నపోతుల రాజయ్య, చింతల రాజు, ఎండీ రఫిక్ ఎండీ మోబిన్, తొర్రికొండ ప్రభాకర్, అమిరి శెట్టి రాజలింగం, కుమార్ కిషోర్, గాదాసు రవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, డిఈఈ, ఏఈ పాల్గొన్నారు.

## మేర్గు సుగుణమ్మ గుండెపోటుతో మృతి

**నేత్రదానంకు అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులు**



సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా అక్టోబర్-21 వాయిస్ టుడే: సుల్తానాబాద్ పట్టణంలోని గాంధీనగర్ నివాసి మేర్గు సుగుణమ్మ గుండపోటుతో సోమవారం రాత్రి మృతి చెందగా బాధలో ఉండి కూడా, నేత్రాలను దానం చేస్తే, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని కుమారుడు మెరుగు శ్రీనివాస్, మెరుగు యాదగిరి కుటుంబ సభ్యులకు, అవగాహన కల్పించారు. పుట్టెడు దుఃఖంలో కూడా స్పందించి నేత్రాలను దానం చేయడానికి అంగీకరించగా,సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో మృతురాలి నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో సేకరించి హైదరాబాదుకు తరలించడం జరిగింది.ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారుడు కోడలు మేర్గు మాధవి శ్రీనివాస్, జ్యోతి యాదగిరి , కూతుర్లు అల్లుండ్లకు,జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్, గాంధీనగర్ మాజీ కౌన్సిలర్ అనుమాల అరుణ బాబూరావు, బిజెపి జిల్లా నాయకులు సామాజిక వేత్త మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, మాజీ వార్డు సభ్యులు అమిరి శెట్టి తిరుపతి, గాంధీనగర్ యువత పాల్గొని నేత్ర దాతకు నివాళులు అర్పించి కుటుంబానికి అభినందనలు ధన్యవాదాలు తెలిపారు. విషాదంలో కూడా ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి నేత్రాలను దానం చేయడానికి అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, జిల్లా గౌరవ అధ్యక్షులు లగిశెట్టి చంద్రమౌళి అభినందనలు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# గౌరవెల్లి కాలువల భూసేకరణకు రైతులందరూ సహకరించాలి

**హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్**



వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 22 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు నూతనంగా నిర్మిస్తున్న 250 పడకల ఆసుపత్రి భవన నిర్మాణాన్ని పరిశీలించిన మంత్రిపొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 82 కోట్ల రూపాయలతో అధునాత హంగులతో 250 పడకల ఆసుపత్రి భవన నిర్మాణం జరుగుతోంది. టూరిజం కోసం మహాసముద్రం గండి పనులు కొనసాగుతున్నాయి. గౌరవెల్లి కాలువల పనులకు భూసేకరణ జరుగుతోంది, రైతులందరూ సహకరించాలి హుస్నాబాద్ ఆస్పత్రిలో ప్రస్తుతం 8 మంది డాక్టర్లు ఉన్నారు. జిల్లా కేంద్రం లాగా 250 పడకల హాస్పటల్, 38 మంది డాక్టర్లు ఉంటారు. హుస్నాబాద్ కు నర్సింగ్ కాలేజీ తేవడానికి చర్యలు తీసుకుంటాన్నాను. రాష్ట్రంలో నెంబర్ వన్ ఆస్పత్రిగా హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని తీర్చిదిద్దేందుకు కృషి, క్యాన్సర్ పారదొలడానికి పొన్నం సత్తయ్య ట్రస్టు ద్వారా మహిళా సంఘాలకు 13 రకాలు వస్తువులతో స్టీల్ పాత్రలను పంపిణీ చెయ్యడం జరిగింది. ఆరోగ్యం, వైద్యం, వ్యవసాయం, ప్రాజెక్టులు, ఇన్ఫ్రాస్ట్రక్చర్ అన్ని రంగాలలో హుస్నాబాద్ అభివృద్ధికి కృషి చేస్తున్నాం అంతేకాకుండా భవిష్యత్తులో పెండింగ్ పనులను కూడా పూర్తి చేస్తామని మరియు కూరగాయల మార్కెట్ను తాత్కాలికంగా రోడ్ల పైన ఉంచడానికి అనుమతించామని కొంత సమయం తర్వాత మార్కెట్లో ఉండే విధంగా ఏర్పాటు చేస్తామని మరియు చాపల మార్కెట్ ని కూడా ఏర్పాటు చేసి అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని రాబోయే కాలంలో హుస్నాబాద్ అన్ని హంగులతో ముందుకు వెళ్లే విధంగా చర్యలు చేపడతామని తెలియజేశారు అంతేకాకుండా ప్రజలు ఉల్లాసంగా ఉండడానికి ఓపెన్ చేయము నిర్మిస్తున్నామని అంతేకాకుండా స్విమ్మింగ్ పూల్ కూడా ఏర్పాటు చేయడానికి కసరత్తు జరుగుతుందని తొందర్లోనే ఏర్పాటు చేస్తామని మరియు స్టేడియంలో ఉన్న భూ సమస్యను పరిష్కరించామని తొందరగా స్టేడియం కూడా అభివృద్ధి చేసే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలియజేశారు హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో 250 పడకల ఆసుపత్రిలో నర్సింగ్ కాలేజ్ కూడా ఏర్పాటు చేస్తామని హుస్నాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల వారు హాస్పిటల్ కి వస్తే సురక్షితంగా మంచి వైద్యంతో అందుబాటులో ఉన్న వైద్యులతో ప్రజలకు మంచి చేసే విధంగా సేవలందించే విధంగా ఏర్పాటు చేస్తామని హుస్నాబాద్ ను తెలంగాణలో ఒక అద్భుతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నా వంతు ప్రయత్నం గా నా సహకారం ఉంటుందని తెలియజేశారు నాలుగు జిల్లాల ఉమ్మడి రహదారి పని వేగవంతంగా జరుగుతుందని ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కావద్దని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కెడం లింగమూర్తి సింగిల్ విండోచైర్మన్ బొలిశెట్టి శివయ్య ఆర్డీవో రామ్మూర్తి ఎమ్మార్వో లక్ష్మారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ రమేష్ రెడ్డి మార్కెట్ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ బంక చందు డైరెక్టర్లు బిక్య నాయక్ఆసుపత్రి సిబ్బంది మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్ చిత్తారి పద్మా రవీందర్ బూరుగు కృష్ణస్వామి కేశవేణి రమేష్ పెరుమాండ్ల నర్సాగౌడ్ మైదం శెట్టి వీరన్న రాష్ట్ర కాంగ్రెస్ మహిళా ప్రధాన కార్యదర్శి నాయిని రజిత మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వల్లభనేని వంశీ జన్మదిన వేడుకలు

కృష్ణా జిల్లా(గన్నవరం)బీ ఉంగుటూరు(మం) ఆత్కూరు లో డైనమిక్ లీడర్, పేద ప్రజల పెన్నిధి,మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ అయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. భారీ కేకు ను కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కోటా చంటి,తొందురు ప్రసాద్,వల్లూరు శ్రీనివాస్, షేక్ బుడే,కుర్రా సుబ్బారెడ్డి, కొమ్ము కిరణ్,సొంగా నరేంద్ర, బొర్రా వెంకట్ రెడ్డి,మల్లి రెడ్డి రాజేష్,పాతపాటి నాగబాబు, సొంగా వినయ్,మెడెం రాంబాబు, దాసు,నాయక్,తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడలో శృంగేరి పీఠాధిపతి ధర్మ విజయయాత్ర

వాయిస్ టుడే, రాజన్న సిరిసిల్ల జిల్లా, అక్టోబర్ 21: తెలంగాణలో ప్రాచీన, పావన పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, వేములవాడలో అక్టోబర్ 19, 20 తేదీలలో శృంగేరి శారదా పీఠాధిపతి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ తీర్థ మహాస్వామి వారి ధర్మవిజయయాత్ర మహోత్సాహంగా, అఖండ భక్తిశ్రద్ధల మధ్య వైభవోపేతంగా నిర్వహించబడిందని, ఈ సందర్భంగా జరిగిన శోభాయాత్ర, చంద్రమౌళీశ్వర పూజా కార్యక్రమం మరియు స్వామి వారి అనుగ్రహ భాషణం భక్తులను ఆధ్యాత్మికానందంలో ముంచెత్తాయని, మహాస్వామి వారి దివ్యసాన్నిధ్యంతో క్షేత్రం మరింత పవిత్రతను సంతరించుకుందని, ఈ ఆధ్యాత్మిక ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన భక్తజన సమూహానికి, ప్రభుత్వాధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు, ఆధ్యాత్మిక వేత్తలకు, విద్యావేత్తలకు, అన్ని వర్గాల ప్రజలకు, దేవస్థాన సిబ్బందికి మరియు బ్రాహ్మణోత్తములకు ప్రభుత్వ విప్ మరియు వేములవాడ శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్ గారు హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. అదే విధంగా, స్వామి వారు దేవస్థానంలో కొనసాగుతున్న ఆలయ విస్తరణ, అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించి అనేక మూల్యవంతమైన సూచనలు, సలహాలు అందజేసి, అభివృద్ధి పనులను మరింత వేగవంతంగా, సమర్థవంతంగా కొనసాగించాలనే ఆదేశాలు ఇచ్చినారని, వారి ఆలోచనలకు అనుగుణంగా అభివృద్ధి కొనసాగుతుందని ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి గారు, ఆర్ అండ్ బి అధికారులు, ఆలయ అధికారులు మరియు సంబంధిత ఉద్యోగులు పాల్గొన్నారు.



## పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా క్యాండిల్ ర్యాలీ

రామకృష్ణాపూర్ అక్టోబర్ 21 (వాయిస్ టుడే): పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎస్సై జి.రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, క్రీడాకారులు సింగరేణి ఠాగూర్ స్టేడియం నుండి సూపర్ బజార్ చౌరస్తా వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో అమరవీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. అనంతరం పోలీసు అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకై ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారని అన్నారు. అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఒలంపిక్ జనరల్ సెక్రటరీ పిన్నింటి రఘునాథరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంలో ఘనంగా లక్ష్మీదేవి పూజ కార్యక్రమం

**మిట్టపల్లి ప్రవీణ్ కుమార్**

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా అక్టోబర్-21 వాయిస్ టుడే: సుల్తానాబాద్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో దీపావళి సందర్భంగా లక్ష్మీ పూజ నిర్వహించి దీపావళి సంబరాలు జరుపుకున్నారు.చెడుపై మంచి, అధర్మం పై ధర్మం, చీకటి తొలగించి వెలుగులు నింపే దీపావళి టపాసులు క్రాకర్స్ తో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్ సుల్తానాబాద్ మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరి సంతోష్ చిట్టవేణి సదయ్య వలస సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు..





## పంట మార్పిడి ద్వారా రైతులు అధిక లాభాలను అర్జించవచ్చు: కలెక్టర్ కె హైమావతి

### సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 22 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం కేంద్రంలో మంగళవారం జాతీయ నూనె గింజల పథకం (NMEO-OS) పొద్దుతిరుగుడు విత్తనాల పంపిణీ కార్యక్రమం(2025-26) లో భాగంగా అక్కన్న పెట రైతువేదికలో 100 శాతం సబ్సిడీ తో 253 మంది రైతులకు 500 ఎకరాలకు సాగు చేసేందుకు పొద్దుతిరుగుడు విత్తనాల పంపిణీ కార్యక్రమంనికి జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ కే లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్, వ్యవసాయ అధికారులు, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు, రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో నూనె గింజల సాగును పెంపొందించడానికి వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు తో కొన్ని ప్రాంతాలు గుర్తించారు. ముఖ్యంగా పొద్దుతిరుడుకు హుస్నాబాద్ నియోజకవర్గ ప్రాంత వాతావరణం అనువైనదిగా భావించి ఎంపికచేశారు. ఒకటే వరి సాగు చేయడం ద్వారా భూమిలో సారం తగ్గుతుందని రైతులు పంట మార్పుడి చెయ్యాలనీ తెలిపారు. నూనె గింజలను వేరే దేశాలనుండి మనం దిగుమతి చేసుకుంటున్నాం మన రైతులు ఇక్కడే పండిస్తే మనమే ఎగుమతి చేసేలా రైతులను ప్రోత్సహించాలని ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం. మన ప్రాంతాల్లో వాతావరణ పొద్దుతిరుగుడు అనుకూలం ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో విత్తనాలు పంపిణీ చేస్తుంది. 1 హెక్టర్ భూమికి 5 కిలోల విత్తనాలు అందజేయడం వల్ల లాభంతో పాటు 90 రోజుల పంట, తక్కువ నీటితో పండించవచ్చు. యాజమాన్య పద్ధతిలో ప్రభుతం నుండి ప్రోత్సాహం అందిస్తున్నారు కావున వరి కాకుండా వేరే పంటలను మార్పిడి చెయ్యాలని రైతులకు తెలిపారు. పొద్దదిరుగుడు పంటలో ఎలాంటి సందేహాలు ఉన్నట్లయితే ప్రసిద్ధ ఎఫ్ పి ఓ లను సంప్రదిస్తే అన్ని నివృత్తి చేస్తారని తెలిపారు.



## అన్నం పరబ్రహ్మ స్వరూపం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 21: అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ఆన్నారు. చిన్నజీయర్ స్వామి జన్మదినం సందర్భంగా కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ చిల్డ్రన్స్ పార్క్ వద్ద అన్నపూర్ణ సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని, అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు. గత 2 సంవత్సరాలనుండి ప్రతి అమావాస్య, పౌర్ణమి రోజు నాడు అన్నపూర్ణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్బంగా కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించి స్వీట్స్ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో కోనేరు.చిన్ని,తాటిపల్లి. శంకర్ బాబు, కొదుమురి శ్రీనివాస్, కంభంపాటి రమేష్, గునపాటి.ఆనంద్, జీవీ, సంకా. శ్రీనివాసరావు, అయిత ప్రకాశ్, శ్రీనివాస్,ఉమామహేశ్వరరావు వీరభద్రం,దారా.రమేష్,రోజా,రావి రాంబాబు,హరి సురేష్,శ్రీనివాస్, నాగేశ్వరావు పరప్రముఖులు పాల్గొన్నారు



## పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

### 17వ బెటాలియన్ కమాండెంట్ ఎం.ఐ. సురేష్,

రాజన్న సిరిసిల్ల జిల్లా, అక్టోబర్ 21: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం,పోలీస్ ఫ్లాగ్ డే,సందర్భంగా 17వ బెటాలియన్ సర్దాపూర్ నందు నిర్వహించిన ,స్మృతి పరేడ్, కార్యక్రమంలో 17వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమాండెంట్ గారు మాట్లాడుతూ 1959 వ సంవత్సరంలో భారత్ చైనా సరిహద్దులో విధి నిర్వహణలో అమరులైన భారత పోలీసులను స్మరించుకుంటూ దానికి గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవం నిర్వహించుకుంటామని తెలిపారు. అమరులైన పోలీసుల సేవల్ని కొనియాడారు.

విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మనకు స్ఫూర్తి అన్నారు. పగలు రాత్రి తేడా లేకుండా సమాజంలో శాంతి భద్రతలను కాపాడుతూ అవసరమైతే ప్రాణత్యాగం చేయడానికి కూడా పోలీసులు వెనుకాడరని కొనియాడారు. తీవ్రవాదం, ఉగ్రవాదం, మతతత్వ దోరణిలో సంఘ విద్రోహక శక్తులు హింసలకు పాల్పడుతున్నాయని.. ఇలాంటి శక్తుల్ని ఎదుర్కొంటూ ఎందరో పోలీసు సోదరులు వీరమరణం పొందారన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని అన్నారు. పోలీసుల అమరత్వం నుంచి స్ఫూర్తిని, ప్రేరణ పొందుతున్నామన్నారు.పోలీసు అంటేనే పట్టుదల, ఓర్పు, సహనమని శాంతి భద్రతలు కాపాడేందుకు వారు చేసే కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్, జె. జగదీశ్వర రావు, ఎస్. సురేష్ గారు,ఆర్.ఐ. లు కుమారస్వామి, శ్యాంప్రసాద్, ఆర్.ఎస్.ఐ. లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసు సేవలు మరువలేనివి

### కానిస్టేబుల్ ప్రమోద్ ప్రాణత్యాగం వెనకట్టలేనిది

### విధి నిర్వహణలో త్యాగం చేసిన వారికి కోటి రూపాయల ఆర్థిక సాయం చేస్తున్న ప్రజా ప్రభుత్వం

### దొంగ రియాజ్ ను పట్టుకోడానికి సహకరించిన ఆసిఫ్ కు హొంగార్డ్ ఉద్యోగం ఇవ్వాలని డీజీపీని కోరిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

### పోలీస్ ఎఅమరవీరుల ప్రతి కుటుంబానికి రూరల్ నియోజకవర్గంలో 200 గజాలు స్థలం ఇప్పించిన రూరల్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



నిజామాబాద్, (వాయిస్ టుడే ప్రతినిధి) అక్టోబర్ 21: పోలీసు అంటే సమాజంకి ఒక నమ్మకం,భరోసా,విధి నిర్వహణలో ఒక్కసారి ప్రాణాలు సైతం ఫణంగా పెట్టాల్సి వచ్చిన వెనుకడుగు వేయరని, నెత్తురు చిందిస్తున్న మన రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీరులుఎందరో ఉన్నారని, విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఎందరో పోలీసు అమర వీరులను స్మరించుకోవడం మన అందరి కర్తవ్యం అని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. నిజామాబాద్ నగరంలోని పోలీస్ కమిషనరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి మాట్లాడుతూ పోలీసు సేవలు మరువలేనివని అన్నారు. గత మూడు రోజుల కిందట సిసిఎఫ్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ ప్రాణాలకు తెగించి రియాజ్ అనే దొంగను పట్టుకోవడంతో రియాజ్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ పై దాడి చేసి చంపడం జరిగిందని ప్రమోద్ కుమార్ ప్రాణాలు తెగించి, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోవడం జరిగిందని బాధాకరమన్నారు. పోలీస్ శాఖ అప్రమత్తమై 48 గంటల్లో దొంగ రియాజ్ ను పట్టుకోవడం జరిగిందని అన్నారు. దొంగను పట్టుకోడానికి సహకరించి ఆసిఫ్‌కు తీవ్ర గాయాలు అవడంతో ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. పోలీస్ శాఖలో హొంగార్డుగా ఆసిఫ్ కు ఉద్యోగం ఇవ్వాలని డిజిపి శివధర్ రెడ్డి కి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి కోరారు. ఈ విషయంపై డిజిపి శివధర్ రెడ్డి సానుకూలంగా స్పందించి హొంగార్డ్ ఉద్యోగాం ఇస్తామని హామీ ఇచ్చారు. భర్త ప్రమోద్ ను పోగొట్టుకున్న అతని భార్య ప్రణీతకు, అతి చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన అతని ముగ్గురు కుమారులకు, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా, అమరుడైన కానిస్టేబుల్ పదవి వివరణ వరకు లాస్ట్ పే డ్రాన్ వేతనంతో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం 300 గజాల ఇంటి స్థలం మంజూరు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం జరిగిందని అన్నారు. పోలీస్ సిబ్బంది పిల్లలకు ప్రత్యేక విద్యా సంస్థలు ఏర్పాటు చేశామని, అందులో భాగంగా పోలీస్ పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్య అందించే ఉద్దేశంతో రంగారెడ్డి జిల్లా మంచి రేవులలో "యంగ్ ఇండియా పోలీసులు స్కూల్" ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని గుర్తు చేశారు. పడకల్, కోరట్ పల్లి గ్రామాల్లో జరిగిన మావోయిస్టు ఎన్కౌంటర్ లల్లో అమరవీరులైన పోలీసు కుటుంబాలకు, వివిధ విధి నిర్వహణలో అమరులైన 19 పోలీస్ కుటుంబాలకు 200 గజాల స్థలం కావాలని నిజామాబాద్ సీపీ సాయి చైతన్య నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకుల పల్లి భూపతి రెడ్డి గారికి కోరడంతో, సానుకూలంగా స్పందించి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఇందల్వాయి టోల్ గేట్ సమీపంలో అమరవీరులైన పోలీస్ కుటుంబాలకు భూమిని కేటాయించడం జరిగింది, మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో స్థల పట్టాలను అందజేయడం జరిగింది. అమరుల పోలీస్ కుటుంబాలకు స్థల పట్టాలు అందజేస్తూ, గిఫ్ట్ బాక్స్‌లో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి, అడిషనల్ డీజీపీ ఇంటలిజెన్స్ విజయ్ కుమార్, ఐజి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, నిజామాబాద్ సిపి సాయి చైతన్య, కుటుంబాలు, పోలీస్ సిబ్బంది తదితరులు. పాల్గొన్నారు.

## జిల్లా సాంస్కృతిక విభాగం కార్యదర్శిగా "మెర్సీ రాణి"



రామకృష్ణాపూర్ అక్టోబర్ 21 (వాయిస్ టుడే): అంతర్జాతీయ సాహిత్య- సాంస్కృతిక సంస్థ శ్రీశ్రీ కళావేదిక, మంచిర్యాల జిల్లా సాంస్కృతిక విభాగం కార్యదర్శిగా రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన మెర్సీ రాణి నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు కట్ల భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ కత్తి మండ ప్రతాప్ సారథ్యంలో నియామకం జరిగింది. మెర్సీ రాణి యాంకర్ గా, యోగా కోచ్ గా, కళాకారునిగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా రామకృష్ణాపూర్ పట్టణంలో సమీక్ష ఆర్ట్స్ అకాడమీ ద్వారా అనేకమంది ప్రతిభావంతులను తీర్చిదిద్దుతూ కళా సేవకు ఒక సత్యదీపంలా వెలిగిస్తున్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి : సీఐ చరమంద రాజు

### పోలీసుల అమరత్వం నుంచి స్ఫూర్తిని, ప్రేరణ పొందాలి:కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి



హుజూర్ నగర్ అక్టోబర్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి) పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు అన్నారు. హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని శాంతి స్తూపం వద్ద మంగళవారం సాయంత్రం పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా సీఐ మాట్లాడుతూ పోలీసుల ధైర్యసాహసాలను స్మరించుకుంటూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులకు నివాళి అర్పించే రోజు పోలీస్ అమరవీరుల దినోత్సవమని అన్నారు. తమ కళ్ళ ముందు ఒక పోలీస్ కానిస్టేబుల్ కొన ఊపిరితో కొట్టు మిట్టాడుతుంటే చేష్టలుడిగి నిలబడి చూస్తున్న ఈ సమాజం రేపటి తరానికి ఏమి సందేశమిస్తుందని ప్రజలు కలిసి కట్టుగా ధైర్యంగా ఇటువంటి ఘటనలను ఎదుర్కోవాలని శాంతి భద్రతలు కేవలం పోలీస్ శాఖకు మాత్రమే సంబంధించిన విషయం కాదని సమాజంలో అందరి బాధ్యతని అన్నారు. అనంతరం హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...నేటి యువత పోలీసుల అమరత్వం నుంచి స్ఫూర్తిని, ప్రేరణ పొందాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు సిబ్బంది వీరోచిత త్యాగాలకు కర్తవ్యనిరతికి ప్రతీకగా పోలీస్ వీరులకు వందనాలు తెలపడానికి జరుపుకునే గౌరవ దినమే అమరవీరుల దినోత్సవం అన్నారు.ఈ సందర్భంగా శాంతి స్థూపం వద్ద పావురాలు ఎగరవేసి కొవ్వొత్తులు వెలిగించి విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ పట్టణ ఎస్సై బండి మోహన్ బాబు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు సర్కిల్ పరిధిలోని ఎస్సైలు, స్థానిక పోలీస్ సిబ్బంది వివిధ పార్టీల రాజకీయ నాయకులు విద్యావంతులు మేధావులు పాల్గొన్నారు.



## పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ పోలీసుల ఘన నివాళులు

### హుస్నాబాద్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి జాన్ విల్సన్



వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 22 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ లో ఈరోజు పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని పోలీస్ స్టేషన్ ఆవరణలో విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు ఘన నివాళి అర్పించారు మరియు వారికి నివాళులర్పించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు ఈ సందర్భంగా ఎసిపి సదానందం మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా 1991లో అమరులైన ఎస్సై జాన్ విల్సన్ సిఐ యాదగిరి వారి మరణం బాధాకరం పోలీసులు నిజాయితీగా ఉంటూ విధి నిర్వహణలో భాగంగా రామవరం అనే గ్రామంలో నక్సలైట్లు బస్సు ఆపి కండక్టర్ ఇబ్బంది పెడుతున్నారని సమాచారంతో బస్సులోనే వెళ్లిన ఎస్సైజాన్ విల్సన్ మరియు సిఐ యాదగిరి పోలీసులను కొంతమంది ప్రజలనునక్సలైట్లు పొట్టన పెట్టుకోవడం జరిగిందని తెలిపారు వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని ఎస్ఐ జాన్ విల్సన్ హుస్నాబాద్ ప్రజల గుండెల్లో ఎప్పుడూ నిలిచి ఉంటాడని ఇక్కడ ప్రజల అభిమానం ఆయన గురించి మాట్లాడుతుంటే ప్రజల్లో వస్తున్న ఆదరణ చూస్తే పోలీస్ అధికారులపై ప్రజలకు ఎంత అభిమానం ఆదరణ ఉందోఅర్థమవుతుందని తెలియజేశారు మరియు వక్తలు మాట్లాడుతూ జాన్ విల్సన్ మహోన్నత వ్యక్తి అని ఆయన పని చేసిన సంవత్సరం నర కాలంలోనే ప్రజల్లో మంచి పోలీసు అధికారిగా గుర్తింపు పొందారని సమస్యల సాధనలో ప్రజలకు మార్గం చూపేవారని తెలిపారుపోలీసులను మన కుటుంబ సభ్యుల వలే చూడాలని అసాంఘిక శక్తుల నుండి పోలీసులను రక్షించేందుకు మనం కూడా మన వంతు ప్రయత్నం చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఏసిపి సదానందం సీఐ శ్రీనివాస్ ఎస్ఐ లక్ష్మారెడ్డి అక్కెనపేట ఎస్సై శాతరాజుప్రశాంత్ కోయడ ఎస్సై అభిలాష్ మరియు పోలీస్ సిబ్బంది జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కెడం లింగమూర్తి సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ బంక చందు మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న కాంగ్రెస్ నాయకులు చిత్తర్ రవీందర్ బూరుగు కృష్ణస్వామి టీఆర్ఎస్ నాయకులు మల్లికార్జున్రెడ్డి బిజెపి నాయకులు బత్తుల శంకర్ బాబు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## బుద్ధ వనములో ఘనంగా దమ్మ దీపోత్సవం

### ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో జ్ఞాన దీపాలతో ఘనంగా స్వాగతం

నాగార్జునసాగర్ అక్టోబర్ 21 వాయిస్ టుడే ప్రతినిధిబీ అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ లోని బుద్ధ వనంలో మంగళవారం బుద్ధ వనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో దమ్మ దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దమ్మ దీపోత్సవం సందర్భంగా బుద్ధ వనములోని ప్రధాన ద్వారం అశోక ధర్మ చక్రం నుండి దీప జ్యోతుల కాంతులతో బుద్ధం శరణం గచ్చామి...దమ్మం శరణం. గచ్చామి సంఘం శరణం స్మరణాలతో దీపోత్సవ ర్యాలీని మహా స్తూపం చుట్టూ పరిక్రమ చేసిన అనంతరం ధ్యాన మందిరంలోని బుద్ధుని వద్ద దీపకాంతులను ఉంచి బుద్ధ జ్యోతులను వెలిగించారు. ఈ సందర్భంగా మల్లెపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ సిద్ధారుడు జ్ఞాన సిద్ధుడై మొదటిసారి కపిల వస్తు నగరానికి వస్తున్న సందర్భంలో కపిలవస్తు పురజనులందరూ జ్ఞాన దీపాలతో బుద్ధునికి ఘనంగా స్వాగతం పలికిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా అక్టోబర్ 21వ తేదీన దమ్మ దీపోత్సవాన్ని వేడుకగా నిర్వహించుకుంటారు అని తెలిపారు. అంతేకాకుండా మనల్ని వదిలి వెళ్లిపోయిన మన పూర్వీకులకు ఇదే రోజున వారిని గుర్తు చేసుకుంటూ దీపాలతో ఘనంగా నివాళులు అర్పించే రోజు ఇదేనని ఆయన తెలిపారు.



